## నేటి కందం-నేటికి అందం

మచిలీపట్నము నందు స
ముచితమ్ముగ రూకల నిడు ఓడల సంస్థన్
రుచిరమ్ముగ స్థాపింపగ
వచియించెను చంద్రబాబు ప్రజలను గొలువన్ !!

(మచిలీపట్నం లో ఓడల తయారీ సంస్థను స్థాపించ డానికి చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. దీని వలన ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయి. ప్రజల సేవలో చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com   ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433   E-mail:netinijam93@gmail.com

**చురక**

పిరాయింపు నిరోధక
పార్లమెంటు చట్టం
అధికారంలున్నోళ్లకే
అవుతున్నది చుట్టం
అనేక లొసుగులతో
అమలులోను విఫలం
ఎలుకలాగా తప్పుకొని
ఏగేందుకు సఫలం



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ శనివారం 26-9-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ▪ Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :33 సంచిక:48 పేజీలు:6 వెల: రూ.1/-


### బాలాపూర్ లడ్డూ వేలం..

## రూ.39 లక్షలకు ప్రణీత్ రెడ్డి సొంతం



హైదరాబాద్, సెప్టెంబర్ 25: భాగ్యనగరంలో ఎంతో ప్రత్యేకత ఉన్న బాలాపూర్ వినాయకుడి లడ్డూను రూ.39 లక్షలకు సామ ప్రణీత్ రెడ్డి దక్కించుకున్నారు. గతేడాది బాలాపూర్ గణేశుడి లడ్డూ ధర రూ.35 లక్షలు పలుకగా.. ఈ సారి రూ.4 లక్షలు అదనంగా లడ్డూ ధర పలికింది. అర్బన్ గ్రూప్‌కు చెందిన ప్రణీత్ రెడ్డి లడ్డూను వేలం పాటలో దక్కించు కున్నారు.

అలాగే ఈ వేలం పాటలో మర్రి రవికిరణ్ రెడ్డి (చంపాపేట్), కేవీఏ ఫ్లవర్ మర్చంట్- కందాడ శాలిని వీరేందర్ రెడ్డి (చంపాపేట్), కంచర్ల శివా రెడ్డి (హస్తినాపురం), ది సుషీ కో- సామ దయానంద్ రెడ్డి ఉ సామ వరణంద్ రెడ్డి(లండన్), జీఎన్ఆర్ డెవలపర్స్ - గడ్డం నవీన్ రెడ్డి (హస్తినాపురం), శ్రీకాంత్- పీఎస్‌కే గ్రూప్, ఇబ్రాం ప్రత్యూష్ (బాలాపూర్) పాల్గొన్నారు. చివరకు రూ.39 లక్షలకు ప్రణీత్ రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. 21 కిలోల బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం 9 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఐదు కంపెనీలు ఉండటం విశేషం. కేవలం లడ్డూ కోసమే ఎన్ ఆర్ఐలు బాలాపూర్‌కు తరలివచ్చారు. 1994లో లడ్డూ వేలం పాట మొదలవగా.. తొలిసారి రూ.450 ధర పలికింది. ఇక అప్పటి నుంచి లడ్డూ ధర అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. ఈ ఏడాది రూ.39 లక్షలకు చేరింది. బాలాపూర్ వినాయకుడి లడ్డూను సొంతం చేసుకుంటే సుఖసంతోషాలతో పాటు సిరిసంపదలూ కలుగుతాయని భక్తుల నమ్మకం. లడ్డూ వేలం ముగిసిన అనంతరం బాలాపూర్ గణేశ్ విగ్రహం నిమజ్జనం ఊరేగింపు ప్రారంభమైంది. బాలాపూర్ వినాయకుడిని హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేయనున్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన ఖైరతాబాద్ మహా గణపయ్య





హైదరాబలాద్, సెప్టెంబర్ 25: గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహా గణపయ్య చేరుకున్నారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ క్రేన్ నంబర్ - 4 దగ్గర పంచముఖ సంకట హర మహా గణపతిని నిమజ్జనం చేశారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గంగమ్మ ఒడికి చేర్చారు. లంబోదరుడిని చూడటానికి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్త జన సంద్రంగా ఆ ప్రాంతంమొత్తం మారింది. సెక్రటేరియట్ సౌత్ ఈస్ట్ మార్గంలో భక్తులు కిక్కిరిసి పోయారు.

కాగా, అప్పర్ ట్యాంక్ బండ్‌పై అత్యంత కోలాహలంగా వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలు కొనసాగుతున్నాయి. జంట నగరాల నుంచి భారీగా విగ్రహాలు తరలివస్తున్నాయి. 12 క్రేన్ల ద్వారా నిమజ్జనం ప్రక్రియ కొనసాగుతోంది. భద్రతకోసం పోలీస్ కంట్రోల్ రూం ద్వారా 58 సీసీటీవీ కెమెరాలతో పోలీసులు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా అప్పర్ ట్యాంక్ బండ్‌పై భారీగా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రతి క్రేన్ వద్ద ఒక ఎస్ఐ, ఐదుగురు పోలీస్ సిబ్బందితో పర్యవేక్షిస్తున్నారు. నిమజ్జన ప్రాంతాల్లో రంగంలోకి 25 క్రైమ్ టీమ్స్, 10 షీ టీమ్స్ బృందాలు విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 479 విగ్రహాల నిమజ్జనం పూర్తి అయ్యాయని పోలీసులు పేర్కొన్నారు.

## ఎండీఆర్ అంటే సెస్, పన్ను కాదు..
## ప్రజలపై భారం ఉండదు : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్



న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 25: మరికొద్ది రోజుల్లో కొన్ని రకాల యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ చార్జీలు అమల్లోకి రానున్న నేపథ్యంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా కీలక ప్రకటన చేశారు. ఎండీఆర్ చార్జీ సెస్స్ లేదా పన్ను కాదని అన్నారు. కాబట్టి ప్రజలపై ఎలాంటి భారం ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా ఏమీ లేదని చెప్పారు.

చెల్లింపుల వ్యవస్థ నిర్మహాణకు బలోపేతానికి ఎండీఆర్ చార్జీలు ఉపయోగిస్తారని కేంద్ర మంత్రి వివరించారు. యూపీఐ చెల్లింపుల వ్యవస్థతో ముడిపడ్డ సంస్థలే ఈ చార్జీలను పంచుకుంటాయని చెప్పారు. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డులపై ఇప్పటికే వ్యాపారులు ఎండీఆర్ చార్జీలు చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. కాబట్టి యూపీఐ ఎండీఆర్ చార్జీ కొత్తదేమీ కాదని అన్నారు. కస్టమర్లపై భారం పడుతున్నట్లు భావించకూడదని చెప్పారు.

అక్టోబర్ 15 నుంచీ ఎండీఆర్ చార్జీ అమల్లోకి రానున్న విషయం తెలిసిందే. ఈ చార్జీని చెల్లింపుల విలువలో 0.4 శాతంగా ఎన్‌పీసీఐ ఖరారు చేసింది. రూ.2 వేలకు పైబడిన కొన్ని వాణిజ్య యూపీఐ చెల్లింపులపై ఈ చార్జీ విధించనున్నారు. అంతేకాకుండా, ఈ చార్జీ గరిష్ఠంగా రూ.300 దాటకూడదని కూడా ఎన్‌పీసీఐ పేర్కొంది. ఇక అత్యవసర సేవలైన రైల్వే, టెలికం, ఫ్యూయల్, ఇన్సూరెన్స్ వంటి విషయాల్లో ఎండీఆర్ చార్జీని రూ.5 కే పరిమితం చేశారు. అంతేకాకుండా, చిన్న వ్యాపారాలకు నెలకు రూ.1 లక్షల వరకూ ఎండీఆర్ చార్జీలు కూడా ఉండవని ప్రభుత్వం పేర్కొంది. 96 శాతం వాణిజ్య యూపీఐ లావాదేవీలపై ఎలాంటి చార్జీలు ఉండవని తెలిపింది. ఎన్‌పీసీఐ చెప్పేదాని ప్రకారం, ఎండీఆర్ చార్జీలో 40 శాతం కస్టమర్‌కు చెందిన బ్యాంకుకు వెళుతుంది. 30 శాతం పేమెంట్ గేట్‌వేకు, 20 శాతం యూపీఐ యాప్‌కు, 10 శాతం స్పాన్సరింగ్ బ్యాంకుకు చెందుతాయి.

## పెరిగిపోతున్న జర్నలిస్టుల మరణాలు

**వృత్తిపరమైన ఒత్తిడులే కారణం**
**జర్నలిస్టుల సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయించాలి**
**వారి సంక్షేమం దిశగా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలి**
**రామగుండం, అంతర్గాం ప్రెస్ క్లబ్ ల ప్రారంభోత్సవంలోడబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్**



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): సెప్టెంబర్ 25రాష్ట్రంలో జర్నలిస్టులు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారని, ఫలితంగా ఆకస్మిక మరణాలకు గురవుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా రామగుండం, అంతర్గాం ప్రెస్ క్లబ్ లను ఆయన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతులను ప్రభుత్వంపరిశీలించి, వారి సంక్షేమానికి సంబంధించిన చర్యలు సత్వరం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయ వృత్తిలో పెరిగిన పోటీ తత్వం, యాజమాన్యాల ఒత్తిళు జర్నలిస్టు వృత్తిని కత్తిమీద సాములా మార్చి వేశాయని అన్నారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్న జర్నలిస్టులు యాజమాన్యాల నుండి వేతనాలు లేక, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందక వెట్టి చాకిరి వ్యవస్థలోమగ్గిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. రాష్ట్రంలో పత్రికా రంగం, ఆ రంగంపై ఆధారపడి పనిచేస్తున్న జర్నలిస్టుల స్థితిగతులపై ప్రభుత్వం అధ్యయనం చేయించాలని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ పట్టణ, ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల్లో నూటికి 90 శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే కావడంతో వారి సంక్షేమం కోసం ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా విధానాలు మారుతుండడంతో, జర్నలిస్టులకు సంబంధించి నివేషణ స్థలాల జీవోలు, జీవిత బీమాకు సంబంధించిన ఉత్తర్వులు ఊసుకు లేకుండా పోతున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం కేవలం అక్రిడికేషన్లు జారీ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు నిర్దిష్ట పద్ధతిలో సాగేందుకు వీలుగా చట్టం తీసుకురావాలని కోరారు. మాంచెసస్టర్ ఆఫ్ ఇండియాగా పిలవబడుతున్న రామగుండంపారిశ్రామిక ప్రాంతంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా అనుబంధంగా రామగుండం, అంతర్గాం ప్రాంతాలలో డబ్ల్యూజేఐ అనుబంధంగా ప్రెస్ క్లబ్ ల ఏర్పాటుకు స్థానిక పాత్రికేయులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. దీనికోసం విశేషంగా కృషి చేసిన పంజాల రాధాస్వామి గౌడ్ ను ఆయన అభినందించారు. త్వరలో గోదావరిఖని కేంద్రంలోనూ డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నిరంతరం పనిచేస్తుందని హామీ ఇచ్చారు. సభ్యుల సంఖ్యను ప్రామాణికంగా చూపి, తమ సొంత ప్రయోజనాలను చక్కన పెట్టుకునే నాయకత్వాలకు భిన్నంగా డబ్ల్యూజేఐ పని చేస్తుందని తెలిపారు. తమ హక్కుల సాధన కోసం, రాష్ట్రంలోని జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు రావాల్సిన తరుణం ఏర్పడిందని అన్నారు. అంతర్గాం, రామగుండం ప్రెస్ క్లబ్ ల అధ్యక్షుడు పంజాల రాధాస్వామిగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంతర్గాం సర్పంచి ఆంబోతు రవికుమార్, గోలివాడ సర్పంచి కొలిపాక చంద్రారెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి పూదరి సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగం కిరణ్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, గౌడ సంఘం నాయకులు సింగం సత్తయ్య గౌడ్, బందారపు బుగ్గరాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు లింగ మూర్తి, ఆవుల గోపాల్ యాదవ్, గౌస్ పాషా, గౌస్ బాబా, అప్పాసి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు కాంపల్లి మల్లికార్జునస్వామి, దాసరి విష్ణు కుమార్, పల్లికొండ మధుకర్, తగురం కరుణాకర్, ఆరెపల్లి క్రాంతి కిరణ్, పూసాల రవి, కంది నాగరాజు, తూండ్ల శ్రీనివాస్ పటేల్, నగునూరి రాజయ్య గౌడ్, గౌడ సతీష్ కుమార్, కాసర్ల శంకర్, నంది సంతోష్ లు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో పిచ్చి కుక్క వీరంగం..
## 13 మందికి తీవ్ర గాయాలు..

సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 25: సిద్దిపేట శివారు పొన్నాలలో గణేశ్ నిమజ్జనంలో ఓ పిచ్చి కుక్క బీభత్సం సృష్టించింది. నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న వారిపై ఒక్కసారిగా విరుచుకుపడి మొత్తం 13 మందిని తీవ్రంగా గాయపరిచింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామస్థులంతా ఆనందోత్సాహాల మధ్య వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు.

ఇదే సమయంలో ఓ పిచ్చికుక్క వారి వద్దకు వచ్చింది. డ్యాన్సులు చేస్తున్న వారిని చూస్తున్న స్థానికులపై ఒక్కసారిగా దాడికి తెగబడింది. 8 మందిని తీవ్రంగా గాయపరిచి అక్కడి నుంచి పారిపోయింది. అనంతరం మరోచోట వినాయక మండపాల వద్ద ఆడుకుంటున్న చిన్నారులపై దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. ఆ తర్వాత రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న కనకవ్వ అనే మహిళను వెంటాడి మరీ కరిచింది. శునకం దాడిలో మొత్తం 13 మంది గాయపడగా.. బాధితులను చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బాధితుల్లో 8 మందిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్న వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మరో ఐదుగురికి ప్రాథమిక చికిత్స అనంతరం ఇంటికి పంపించారు. కుక్క దాడిలో ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, వినాయక నిమజ్జన వేడుకల వేళ పిచ్చి కుక్క దాడి పొన్నాలలో కలకలం రేపింది.

## మిడ్‌మానేరు బాధితుల సమస్యలు పరిష్కరించాలి

**నిర్వాసితుల ఇళ్లు.. పరిహారంపై స్పష్టత ఇవ్వాలి-**
**ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలు**
**సీఎం పర్యటనలో సమస్యలపై ప్రకటన చేయాలిః**
**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీజేపీ నేత వికాస్‌రావు**

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): మిడ్‌మానేరు ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం వేములవాడ అర్బన్ మండల బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ నిర్వాసిత కుటుంబాల ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. మిడ్‌మానేరు ప్రాజెక్టు కారణంగా 10,683 కుటుంబాలు ప్రభావితవ య్యాయని తెలిపారు. భూములు కోల్పోయి, పంటలు సాగు చేసుకునే అవకాశం లేక, ఉపాధి కోల్పోయి అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్వాసితుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించలేదని విమర్శిం చారు. నిర్వాసితుల్లో 5,987 కుటుంబాలు ఇళ్లు నిర్మించుకున్నాయని, మరో 4,696 కుటుంబాలు ఇళ్లు నిర్మించుకోలేదని తెలిపారు. మిగిలిన కుటుంబాల్లో ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి, ఎన్ని నిర్మాణాలు పూర్తయ్యాయి, ఎంత మొత్తం నిధులు విడుదలయ్యాయి, ఎంత నగదు బదిలీ జరిగిందనే వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. భూ ములు కోల్పోయిన వారికి పరిహారం, పునరావాసం, ఉపాధి కల్పనపై స్పష్టత ఇవ్వాలన్నారు. గతంలో 85 శాతం మందికి పరిహారం అందిందని ప్రభుత్వం ప్రకటించి ందని, మిగిలిన 15 శాతం మందికి ఎప్పుడు పరిహారం అందిస్తారో వెల్లడించాలని కోరారు. నిర్వాసితుల కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల 30న సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా మిడ్‌మానేరు బాధితుల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని వికాస్‌రావు డిమాండ్ చేశారు.. ఈ సమావేశం లో వేములవాడ మండల బీజేపీ అధ్యక్షుడు బుర్ర శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు లింగంపల్లి శంకర్, జింక అనిల్, నురువు వెంకట్, మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండెకార్ల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు ఎరుగొక్కుల రమేష్, నాయకులు చల్ల నరసయ్య, పోచంపల్లి భాను, పెరంగని మల్లేశం, సంజీవరెడ్డి, కంసాని రాము, రెడ్డవేని రాజు, రెడ్డవేని శ్రీనివాస్, జింక శేఖర్, అంజన్న యాదవ్, కొమిరె అంజన్న, గొడుగు మహేష్, ఎడ్ల హరీష్, మర్రి పెద్ది వికాస్, గుగ్గిళ్ళ చిన్న, బడుగు అంజి, శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి, గొట్టె రామచంద్రం, కోనరావుపేట్ మండల అధ్యక్షుడు, ధర్మారం సర్పంచ్ మిర్యాల్కర్ బాలాజీ, రూరల్ అధ్యక్షుడు పరమేష్, చందుర్తి మండల అధ్యక్షులు మొకిలె విజేందర్, జిల్లా కార్యదర్శి సురేందర్ రావు చిర్రం తిరుపతి, మంద రాజేందర్, జింక వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజారోగ్య భద్రతకు పర్యావరణ పరిరక్షణ

## (26 సెప్టెంబర్ "ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా)

ఐరాస లాంటి పలు అంతర్జాతీయ సంస్థలు నిర్వహించే అతి పెద్ద కార్యక్రమాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణ యజ్ఞాన్ని నిరంతరం కొనసాగుతూ మనకు హెచ్చరికలు చేస్తూ వస్తున్నది. పర్యావరణ ఆరోగ్యమే సకల జీవకోటిని సౌభాగ్యమని తెలుసుకొని మన జీవనశైలిని 'హరిత ఆలోచన'ల వైపు మళ్లిస్తేనే పర్యావరణ కాలుష్యం తగ్గిపోయి మనకే కాకుండా భవిష్యత్తు తరాలకు ఆరోగ్య గొడుగులు పడతాయని తెలుసుకుందాం. పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణాలుగా అనాలోచిత సాగు పద్ధతులు, మైనింగ్, ఆటోమొబాల్ ఉద్గారాలు, శిలాజ ఇంధనాల ఉద్గారాలు, అటవీ కార్చిచ్చులు, రేడియోధార్మిక పదార్థాలు, మురుగు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామికీకరణ, రవాణా, పట్టణీకరణ, భూతాపం, అడవుల నరికి వేత, నిర్మాణ రంగం లాంటి అవాంఛనీయ అంశాలు నిలుస్తున్నాయి. పర్యావరణ కాలుష్యం ఫలితంగా మానవాళి/ప్రాణికోటి అనారోగ్యాలు, జీవ వైవిధ్యానికి విఘాతాలు, వాతావరణ మార్పులు, ఆర్థిక ప్రతికూలతలు, సామాజిక ప్రభావాలు లాంటి పలు దుష్ప్రభాలు కలుగుతున్నాయి. వివిధ రకాల కాలుష్యాల్లో గాలి, నేల, నీటి, శబ్ద, రేడియోధార్మిక, దుమ్ము, ఉష్ణ, విష వాయు, సముద్ర, కాంతి కాలుష్యాలు ప్రధానమైనవని మనకు తెలుసు.

లపర్యావరణ కాలుష్యానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం:

ల26 సెప్టెంబర్ 2026న ప్రపంచవ్యాప్తంగా 2011 నుంచి మానవాళి ఘనంగా నిర్వహించుకునే "ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం (వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ డే)" నిర్వహించుకునే వేళ 2025 ఇతివృత్తంగా "పర్యావరణ పరిరక్షణ కోసం సామాజిక ఆరోగ్య సాధనలో వైజ్ఞానిక శాస్త్ర పరిజ్ఞానం (ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ : స్టాండింగ్ విత్ సైన్స్ టు ప్రొటెక్ట్ కమ్యూనిటీస్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. మానవాళి ఆరోగ్య పరిరక్షణతో పాటు శ్రేయస్సు కల్పనకు గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడం, వాతావరణ ప్రతికూల మార్పులను తగ్గించడం, శ్వాసకోశ సంబంధ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండడం కొనసాగాలి. గాలి, నేల, జల కాలుష్యాలకు ప్రధాన ప్రమాదకర కారణంగా నిలుస్తున్న ప్లాస్టిక్ కాలుష్యంతో భూమాత ఊపిరి పీల్చడం కష్టంగా తోస్తున్నది. ప్లాస్టిక్ కాలుష్య కోరల్ని పెకిలించడానికి రీయూజ్, రీసైకిల్, రెఫ్యూజ్, రెడ్యూస్, రీథింక్ అనే నినాదాలకు కార్యరూపం దాల్చడం మాత్రమే మన ముందున్న ఉత్తమ కర్తవ్యం. ప్లాస్టిక్ కాలుష్య దుష్ప్రభావంతో వాతావరణ ప్రతికూల మార్పులు, నేల/ప్రకృతి/జల/జీవ వైవిధ్య సంక్షోభాలు, వ్యర్థాల కాలుష్యం లాంటి ప్రమాదకర సమస్యలు ప్రాణికోటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమాతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నేడు ధరణిలో నెలకొన్న జల నెలవులు, నేలలు ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం కావడం జరుగుతోంది. నేల లేదా జలాల్లోకి చేరిన ప్లాస్టిక్ జీవ విచ్ఛిన్నం లేదా డీగ్రేడేషన్ కావడానికి వంద ఏండ్లు కూడా పట్టవచ్చని నిపుణులు హెచ్చరించడం గమనార్హం.

మన ఏకైక భూమాతను కాపాడుకునే మార్గాలు:

ఒక పర్యావరణవేత్తకో, పర్యావరణ పరిరక్షణ సంస్థకో సంబంధించిన అంశం కాదని, ఒక రోజు మాత్రమే పాటించి మరిచిపోయే విషయం కాదు ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మనందరం తెలుసుకోవాలి. మన జీవన విధానంలో ప్రతి క్షణం పర్యావరణ హితాన్ని కోరుతూ మన జీవన పయనం కొనసాగించాలి. పర్యావరణ కాలుష్యానికి కారణం కాకుండా మన జీవనశైలిని మార్చుకుంటూనే పౌర సమాజంలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచడం మన కనీస కర్తవ్యంగా భావించాలి. విద్యార్థులు, పాలసీ మేకర్స్, తల్లితండ్రులు, పౌర సమాజం కలిసి పర్యావరణాన్ని కాపాడే మహాయజ్ఞంలో భాగం కావాలి. మొక్కలు నాటడం, నాటిన మొక్కలను కాపాడడం, కార్చిచ్చులను నివారించడం, అడవుల నరికివేతను అరికట్టడం, వ్యర్థాలను తగ్గించడం, ప్రజలను చైతన్య పరచడం, హరిత ఆలోచనలకు రూపం ఇవ్వడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవడం లాంటి పలు చర్యలను ప్రతి ఒక్క పౌరుడు తీసుకోవాలి. మనదైన ఏకైక భూమాతకు హరిత చీరలు కట్టి, వాతావరణ పరిశుభ్రతను పాటించి, జల వనరులను వ్యర్థాల నుంచి రక్షించి, మన ఏకైక భూగృహాన్ని కాపాడుకుందాం. మనమనుడకు కారణమైన ధరణిని మనసుల్లో పెట్టుకొని చూసుకుందాం. మనకు మేలు చేస్తున్న పర్యావరణానికి కీడు తలపెట్టవద్దు. అన్నీ తెలుగు మన కోతిని మనవే తవ్వుకోవద్దు. మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవద్దు.



-మధుపాలీ
9949700037

# 'విశ్వసంచార్ హిందుత్వ కా' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 25:సప్తాహిక్ వివేక్ ప్రచురించిన 'విశ్వసంచార్ హిందుత్వ కా' పుస్తకాన్ని ఉపరాష్ట్రపతి భవన్‌లో ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ ఈ రోజు విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ... 1948లో స్థాపించిన 'సాప్తాహిక్ వివేక్' సుదీర్ఘ చరిత్రను, మహారాష్ట్ర సామాజిక, సాంస్కృతిక, ప్రజా జీవితాలతో దానికి ఉన్న అనుబంధాన్ని ప్రస్తావించారు. భారతీయ సంస్కృతి, జాతీయ, అంతరాజ్తీయ వ్యవహారాలు, కీలకమైన సామాజిక అంశాలపై పుస్తకాలు, పరిశోధనాత్మక సాహిత్యాన్ని ప్రచురించే ఈ సంస్థ సంప్రదాయాన్ని ఆయన అభినందించారు.

1925లో నాగపూర్‌లో డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ స్థాపించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంస్థ తన శతాబ్దిని పూర్తి చేసుకున్న తరుణంలో, ఈ పుస్తక ప్రచురణ సందర్భోచితంగా ఉందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

"సంఘ్‌తో నాకు సుదీర్ఘ అనుబంధం ఉంది. ఈ పుస్తకావిష్కరణలో భాగం కావడం వ్యక్తిగతంగా నాకు గొప్ప గౌరవం" అని ఆయన వ్యాఖ్యానించారు.

సాంస్కృతిక హిందుత్వాన్ని పునరుద్ధరించే లక్ష్యంతో ఆర్ఎస్ఎస్ ఏర్పాటు జరిగిందన్నారు. హిందుత్వానికి, సంఘ్‌కు మధ్య అనుబంధాన్ని డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ స్పష్టంగా ప్రకటించారని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

దీర్ఘకాలంగా పరిణామం చెందుతూ వచ్చిన సంస్థకు సంబంధించిన చరిత్ర, భావజాలం, పని విధానాల సమీక్ష కోసం ఈ శతాబ్ది ఉత్సవం ఒక అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన అన్నారు. సంఘ్ పని విధానం కాల పరీక్షకు నిలిచిందనీ, తద్వారా సామాజిక జీవనంలోని వివిధ రంగాల్లో ఉనికిని చాటుకుంటూ అది ఒక కీలక సంస్థగా ఎదిగిందనీ ఆయన పేర్కొన్నారు.

హిందూత్వ సమ్మిళిత స్వభావాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తూ, శ్రీ సి. పి. రాధాకృష్ణన్ ఇలా అన్నారు... "హిందూత్వం ఎవరికీ వ్యతిరేకం కాదు. హిందూత్వం ఎవరికీ వ్యతిరేకం కాజాలదు. అది అందరినీ కలుపుకొని ముందుకు సాగు తుంది."

మౌలిక విలువలు, సాంస్కృతిక ఆదర్శాలు, నిజమైన మానవ సంబంధాలు, సర్వజన శ్రేయస్సు వంటి ఆదర్శాల కలయికే సాంస్కృతిక హిందూత్వమని ఆయన పేర్కొన్నారు.

వివిధ చారిత్రక, మేధో పరమైన సందర్భాల్లో 'హిందుత్వ' అనే పదానికి విభిన్న అర్థాలు వచ్చాయనీ... రాజకీయ మేధావులు, పండితులు, సంస్థలు, విమర్శకులు దీనిని గురించి విభిన్న వ్యాఖ్యలు చేశారని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ అంశంపై లోతుగా చర్చించాలంటే దాని చారిత్రక పరిణామం, తాత్విక కోణాలు, దాని చుట్టూ ఉన్న విభిన్న వ్యాఖ్యానాలను పరిశీలించాల్సి ఉంటుందని ఉపరాష్ట్రపతి తెలిపారు.

గంగానదితో పోలికను చెబుతూ, ఉపరాష్ట్రపతి ఇలా అన్నారు... హిమాలయాల్లో చిన్న ప్రవాహంగా మొదలయ్యే ఆ నది క్రమంగా విస్తరిస్తూ బంగాళాఖాతాన్ని చేరేసరికి పెద్ద ఓడలనూ మోయగలిగే సామర్థ్యాన్ని సంతరించుకుంటుంది. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రస్థానాన్నీ అదే విధమైన అద్భుత విస్తరణకు సంబంధించినదిగా చూడవచ్చని ఆయన అన్నారు.

"సంఘ్ కొద్దిమంది వ్యక్తులతో ఒక చిన్న సంస్థగా ప్రారంభమైంది. నేడు అది దేశవ్యాప్తంగా విస్తరించి ఒక అంతర్జాతీయ సంస్థగా ఎదిగింది. దీని స్వయంసేవకులు జాతీయ, సామాజిక జీవనంలోని వివిధ రంగాల్లో తమవంతు కృషి చేస్తున్నారు," అని ఉపరాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

శ్రీ సి. పి. రాధాకృష్ణన్ మాట్లాడుతూ, ప్రాచీన భారతీయ విధానమైన యోగా నేడు ప్రపంచవ్యాప్త ఆచరణగా మారిందనీ... భౌగోళిక, సాంస్కృతిక మూలాలను దాటి విస్తరించిందనీ... ఒక విశాలమైన ప్రపంచ స్థాయి చర్చలో భాగం కాగల భారతీయ సంప్రదాయ సామర్థ్యానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

"విశ్వసంచార్" అనే పదం ప్రపంచవ్యాప్తంగా భావాల ప్రసారాన్ని, వ్యాప్తిని సూచిస్తుందని ఉపరాష్ట్రపతి అన్నారు. భారత సాంస్కృతిక వారసత్వంలోని అంశాలు విశ్వమంతా ప్రయాణించి, ఇతర సమాజాలతో మమేకమై, కొత్త రూపాలను, అర్థాలను సంతరించుకున్న తీరును పరిశీలించమని ఈ పుస్తకం పాఠకులను ఆహ్వానిస్తుందని ఆయన తెలిపారు.

వర్తమానాన్ని తీర్చిదిద్దే రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సంస్థల పట్ల చైతన్యంతో ఉంటూనే, భారత గొప్ప వారసత్వాన్ని చదవాలని, ప్రశ్నించాలని, పరిశోధించాలని, అర్థం చేసుకోవాలని యువతకు ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు.

"ఒక నాగరికత తన మౌలిక విలువలు, సంస్కృతి, నైతిక విలువలను నిలుపుకుంటూనే... మార్పుతో మమేకమయ్యే విశ్వాసాన్ని కలిగి ఉన్నప్పుడే అది వర్థిల్లుతుంది, అభివృద్ధి చెందుతుంది," అని ఆయన పేర్కొన్నారు.

'విశ్వ-సంచార్ హిందుత్వ కా' పుస్తకాన్ని వెలువరించిన సప్తాహిక్ వివేక్ రచయితలు, పరిశోధకులు, సంపాదకులు, యావత్ బృందాన్నీ శ్రీ సి. పి. రాధాకృష్ణన్ అభినందించారు.

ఈ పుస్తకం భారత సాంస్కృతిక ప్రస్థానంపై లోతైన అ ద ్ య య ం నా న్ని ప్రోత్సహిస్తుందనీ... హిందుత్వ, సాంస్కృతిక గుర్తింపు, ప్రపంచంతో భారత్ కలిగి ఉన్న సంబంధంపై ఆలోచనాత్మక చర్చను ప్రేరేపిస్తుందనీ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు శ్రీ వినోద్ తావ్డే, సుయోగ్ టెలిమాటిక్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శివశంకర్, సప్తాహిక్ వివేక్ సంపాదకులు శ్రీ రవీంద్ర గోలే, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి .కాంగ్రెస్‌లోకి అనిశెట్టి రామకృష్ణ

## సీతక్క సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న పసర రైస్‌మిల్లు యజమాని



ములుగు, సెప్టెంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): గోవిందరావుపేట: ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి చెందిన రైస్‌మిల్లు యజమాని అనిశెట్టి రామకృష్ణ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా అనిశెట్టి రామకృష్ణకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వివిధ వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీతో కలిసి ముందుకు వస్తున్నారని నాయకులు తెలిపారు.

ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, గ్రామస్థాయి నుంచి పార్టీకి ప్రజల మద్దతును కూడగడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో అనిశెట్టి రామకృష్ణ కాంగ్రెస్‌లో చేరడం పార్టీకి మరింత బలం చేకూర్చిందని నాయకులు పేర్కొన్నారు.

మంత్రి సీతక్క నాయకత్వం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ మార్గదర్శకత్వంలో ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ కుటుంబంలోకి వచ్చిన అనిశెట్టి రామకృష్ణకు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కాసర్ల రాంబాబు, గుండెబోయిన అనిల్ యాదవ్, కాడబోయిన రవి, దేపాక కృష్ణ, గొంది కిరణ్, తొడుసు కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పస్రా తాడ్వాయి రహదారి మధ్య రోడ్డు ప్రమాదం..

## ప్రమాద ఘటనపై వెంటనే స్పందించిన మంత్రి సీతక్క



ములుగు, సెప్టెంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): పస్ర తాడ్వాయి మధ్య కొండపర్తి వద్ద హన్మకొండ నుండి గుంటూరు వెళ్తున్న సూపర్ లక్జరీ బస్సు,భద్రాచలం నుండి వస్తున్న బులెరో వాహనాన్ని ఎదురుగా వచ్చి డి కొట్టడంతో బులెరో లో ఉన్న వారికి తీవ్ర గాయాలు కాగా వారిని ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకురాగా. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క వెంటనే స్పందించి స్థానికంగా ఉన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ని హాస్పిటల్ వద్దకు పంపి గాయపడ్డ వారికి వైద్యం అందేలా చూసారు. ప్రమాదంలో గాయపడి పరిస్థితి విషమంగా ఉన్న వారిని వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి పంపించి మంత్రి సీతక్క ఎంజీఎం లోని వైద్యులను ఆదేశించి ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు..×ప్రమాద ఘటనలో గాయపడ్డ వారి కుటుంబాలతో మంత్రి సీతక్క ఫోన్లో పరామర్శించి ఎవరు అధైర్యపడవద్దని అందరూ కోలుకుంటారని ధైర్యం చెప్పారు..

వారి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కీ,యూత్ కాంగ్రెస్ ములుగు పట్టణ అధ్యక్షుడు అభినయ్ చారి, యూత్ నాయకులు గూడెపు రాకేష్, తదితరులు పాల్గొన్నారు

# ఉత్తరప్రదేశ్.. గ్రేటర్ నోయిడా బస్సులో మంటలు.. ప్రాణనష్టం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:ఉత్తరప్రదేశ్.. గ్రేటర్ నోయిడాలో ఓ బస్సులో మంటలు చెలరేగి ప్రాణనష్టం జరిగిందని తెలిసి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు విచారాన్ని వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. ఈ దుర్ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రధాని ప్రార్థించారు. ఆత్మీయులను కోల్పోయిన వారికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎమ్ఎన్ఆర్ఎఫ్) నుంచి రూ.2 లక్షల వంతున ఎక్స్‌గ్రేషియాను ప్రధాన మంత్రి ప్రకటించారు. గాయపడ్డ వారికి రూ.50,000 చొప్పున అందిస్తారని తెలిపారు. "ఉత్తరప్రదేశ్.. గ్రేటర్ నోయిడాలో ఓ బస్సులో మంటలు చెలరేగి ప్రాణనష్టం కలిగిందని తెలిసి చింతించాను. ప్రాణాలు కోల్పోయిన వారికి నేను సంతాపం తెలియజేస్తున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఆత్మీయులను కోల్పోయిన వారికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎమ్ఎన్ఆర్ఎఫ్) నుంచి రూ.2 లక్షల వంతున ఎక్స్‌గ్రేషియాను అందిస్తారు. గాయపడిన వారికి రూ.50,000 చొప్పున ఇస్తారు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ".




# గణేష్ నిమజ్జనంలో అపశృతి.. ఒకరు మృతి

## కడెం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌లో ప్రమాదవశాత్తు మునిగి చుంచు రమేష్ మృతి



ఆదిలాబాద్, సెప్టెంబర్ 25: నిర్మల్ జిల్లా కడెం మండలం ధర్మాజీపేట్ పంచాయతీ పరిధిలోని కుర్రగూడ గ్రామంలో గణేష్ నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. గణేష్ శోభాయాత్ర గురువారం రాత్రి 8 గంటలకు ప్రారంభమై శుక్రవారం ఉదయం 11 గంటల వరకు కొనసాగింది. అనంతరం కుర్రగూడ సమీపంలోని కడెం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రాంతంలో గణేష్ మండప నిర్వాహకులు విగ్రహ నిమజ్జనం చేస్తుండగా చుంచు రమేష్ (45) ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు.వెంటనే గణేష్ మండప నిర్వాహకులు రమేష్‌ను నీటిలో నుంచి బయటకు తీశారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న కడెం ఎస్సై సాయికిరణ్ పోలీసులతో కలిసి ఘటనాస్థలికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి భార్య రమాదేవి, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

# నిర్దిష్ట ప్రాంతంలో పరాన్నజీవుల ఉనికి గురించిన నివేదికల కారణంగా ట్యూనా చేపలు తినడం మానేయవద్దని సూచించిన ఐసీఏఆర్-సీఎంఎఫ్ఆర్ఐ

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 25:ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలోని చేపల్లో పరాన్నజీవుల ఉనికిని గుర్తించినట్లు వస్తున్న నివేదికల ఆధారంగా ట్యూనా లేదా వాణిజ్యపరంగా లభించే ఇతర చేపలను తినడం మానుకోవద్దని కొచ్చిలోని ఐసీఏఆర్-సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐసీఏఆర్- సీఎంఎఫ్ఆర్ఐ) వినియోగదారులకు సూచించింది. ట్యూనా సహా భారత తీరప్రాంతంలో పరీక్షించిన ఏ రకం చేపల్లోనూ హానికరమైన పరాన్నజీవుల వ్యాప్తికి సంబంధించిన బాహ్య లక్షణాలు ఏవీ కనిపించలేదని ఆ సంస్థ స్పష్టం చేసింది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఇటువంటి పరిశోధనల ఫలితాలను భారత జలాల్లోని చేపలకు ఆపాదించాల్సిన అవసరం లేదని తెలిపిం ది.బ్రెజిల్ తీరంలోని అట్లాంటిక్ మహాసముద్రంలోని చేపలపై నిర్వహించిన ఒక అధ్యయనం ఆధారంగా, స్కిప్‌జాక్ ట్యూనాలో పరాన్నజీవులు ఉన్నట్లు నివేదికలు వెల్లడించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ చేశారు. చేపలు ఉండే పరిసరాల పరిస్థితులు, వాటికి ఆహారంగా లేదా ఆధారం గా ఉండే కోపెపాడ్స్ (చిన్న నీటి జీవులు) వంటి ఇతర జీవుల లభ్యతకు అనుగుణంగా... పరాన్నజీవుల సంఖ్య, వాటి వ్యాప్తి ఒక్కో చేపకు, అలాగే ఒక్కో ప్రాంతానికి మారుతూ ఉంటుందని ఐసీఏఆర్-సీఎంఎఫ్ఆర్ఐ స్పష్టం చేసింది.ఐసీఏఆర్-సీఎంఎఫ్ఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ గ్రిన్సన్ జార్జ్ మాట్లాడుతూ, తమ సంస్థలోని శాస్త్రవేత్తలు చేపల జీవశాస్త్ర అధ్యయనాల్లో భాగంగా స్కిప్‌జాక్ ట్యూనా వంటి చేపలను క్రమం తప్పకుండా పరీక్షిస్తుంటారనీ, అవసరమైనప్పుడల్లా వాటిలో అసాధారణతలు, పరాన్నజీవుల ఉనికిని గమనిస్తూ ఉంటారని తెలిపారు. తమ సంస్థ పరీక్షించిన చేపల్లో హానికరమైన పరాన్నజీవుల ప్రభావం ఉన్నట్లు ఎలాంటి లక్షణాలు కనిపించలేదని ఆయన స్పష్టం చేశారు.

చేపల జాతులు లేదా వాటి జనాభాను వేర్వేరుగా గుర్తించడానికి, వాటిలో ఉండే పరాన్నజీవుల వ్యత్యాసాలను ప్రపంచవ్యాప్తంగా ఒక సూచికగా ఉపయోగిస్తారని ఈ సంస్థ వివరించింది. అందువల్ల, ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతానికి చెందిన చేపలపై తేలిన ఫలితాలను, వేరే ప్రాంతంలో ఉండే అదే రకమైన చేపల జాతికి నేరుగా, స్వయంచాలకంగా వర్తింపజేయలేమని స్పష్టం చేసింది.ఆహార భద్రత కోసం అదనపు జాగ్రత్తగా... చేపలను శుభ్రం చేసేటప్పుడు, ప్రాసెస్ చేసేటప్పుడు వాటి పేగులను పూర్తిగా తొలగించడం చాలా ముఖ్యమని ఐసీఏఆర్-సీఎంఎఫ్ఆర్ఐ సూచించింది.

# కాకతీయుల శిల్పకళా వైభవం.. ప్రకృతి వర్ణశోభకు నిలయంగా ములుగు జిల్లా

## విశ్వవేదికపై విరాజిల్లుతున్న ప్రపంచ వారసత్వ రామప్ప దేవాలయం

## చారిత్రక, ప్రకృతి సంపదను పరిరక్షించి భావితరాలకు అందించాలి

ములుగు, సెప్టెంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకాకతీయుల శిల్పకళా వైభవం, పచ్చని అడవులు, సెలయేళ్లు, జలపాతాలు, గుట్టలు, వాగులతో ప్రకృతి వర్ణశోభకు ములుగు జిల్లా నిలయంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

శుక్రవారం వెంకటాపూర్ మండలం పాలంపేట ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఆవరణలో వరల్డ్ టూరిజం డే?2026ను పురస్కరించుకొని పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన హెరిటేజ్ వాక్స్, తెలంగాణ దర్శిని, కాంపిటీషన్స్, కల్చరల్ కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. గొల్లల గుడి నుంచి రామప్ప దేవాలయం వరకు నిర్వహించిన హెరిటేజ్ వాక్‌ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి ప్రారంభించి కార్యక్రమంలో పాల్గొన్నారు.2026 వరల్డ్ టూరిజం డేను “డిజిటల్ ఎజెండా అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టు రీడిజైన్ టూరిజం” అనే థీమ్‌తో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు, విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పౌర సంబంధాల శాఖ సంస్కృతిక కళాసారధి కళాకారుల బృందం గేయాలు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ 13వ శతాబ్దంలో నిర్మితమైన రామప్ప దేవాలయం కాకతీయుల కళా సంపదకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శతాబ్దాలుగా తరతరాలకు అందుతున్న ఈ అపురూప వారసత్వ సంపదను పరిరక్షించి భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలోనే అత్యధిక అటవీ విస్తీర్ణం కలిగిన ములుగు జిల్లాలో పచ్చని అడవులు, అందమైన చెట్లు, గుట్టలు, సెలయేళ్లు, వాగులు, వన్యప్రాణులతో అపారమైన ప్రకృతి సంపద ఉందన్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క?సారలమ్మ జాతర, లక్నవరం సరస్సు, బొగత జలపాతం, మల్లూరు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వంటి పర్యాటక ప్రాంతాలు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాయని తెలిపారు.

చారిత్రక కట్టడాలు, ప్రకృతి సంపదను పూర్వీకులు అందించిన వారసత్వంగానే కాకుండా భావితరాలకు తిరిగి అందించాల్సిన విలువైన ఆస్తిగా భావించాలని మంత్రి సూచించారు. పర్యావరణం, చరిత్ర పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. పర్యాటక రంగంలో ములుగు జిల్లాకు పురస్కారం లభించడం గర్వకారణమని పేర్కొన్నారు.

అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, కాంపిటీషన్స్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. చల్వాయి టీజీఎంఎస్‌కు చెందిన డి. శ్రీజ బృందం ప్రథమ బహుమతి, దేవగిరిపట్నం తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాలకు చెందిన ఆర్. శ్రీవల్లి ద్వితీయ బహుమతి, గోవిందరావుపేట బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్. మనస్విని, ఎ. శ్రుతి, ఎం. పావలి తృతీయ బహుమతి అందుకున్నారు. మరో విభాగంలో గోవిందరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎం.డి. యాస్మిన్ విజేతగా, మంగపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కె. దిలీప్ రన్నరప్‌గా నిలిచారు. తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన రంజిత్, రుత్విక్ ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు.

# బొగ్గు గనుల పరిణామక్రమం: కేటాయింపు నుంచి వేలం దాకా.. భారత్ వృద్ధికి దోహదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 :ప్రతి యూనిట్ విద్యుత్తు సరఫరా వెనుక ఒక ప్రస్థానం తప్పనిసరి. ఓ ఇంట్లో దీపం వెలగాలన్నా, ఒక ఫ్యాక్టరీలో యంత్రాలు నడవాలన్నా, ఉక్కు లేదా సిమెంట్ కర్మాగారంలో ఉత్పత్తికి శ్రీకారం చుట్టాలన్నా అంతకుముందే పరస్పరం ముడిపడుతూ వచ్చిన సుదీర్ఘ కార్యకలాపాల గొలుసు ఆ స్థాయికి చేరుస్తుంది.

దేశంలో నానాటికీ పెరిగే విద్యుత్తు డిమాండ్ వెనుక అంతే కీలకమైన మరో కథనం ఉంది. అదే- గని నుంచి వినియోగదారు వరకూ బొగ్గు ప్రస్థానం.. దాన్ని కొనసాగించే పంపిణీ వ్యవస్థ. గడచిన దశాబ్దంలో కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ఈ ప్రయాణానికి సరికొత్త రూపమిచ్చింది. అంటే- ఒకనాడు ప్రధానంగా సంప్రదాయ ప్రతిపాదన (నామినేషన్ పద్ధతిలో కేటాయింపు) ఆధారిత ఈ వ్యవస్థ, నేడు దీర్ఘకాలిక సరఫరాకు హామీతో పోటీతత్వ వేలంపాట, డిజిటల్ వేదిక, అధిక సౌలభ్య సహిత విస్తృత వ్యవస్థగా పరిణామం చెందింది.

సీఐఎల్ నేడు విభిన్న అవసరాల మేరకు అనేక రకాల సరఫరా మార్గాల్లో తన వినియోగదారులకు సేవలందిస్తోంది. ఈ మేరకు ఇంధన సరఫరా ఒప్పందాలు (ఎఫ్ఎస్ఏ) విద్యుదుత్పాదన రంగానికి దీర్ఘకాలిక బొగ్గు లభ్యతలో పునాదిగా నిలుస్తున్నాయి. దాదాపు దశాబ్దం కిందట 2017లో ప్రభుత్వం ‘శక్తి’ (ఎస్‌హెచ్ఏకెటిఐ) విధానాన్ని ప్రవేశపెట్టింది. ఆ తర్వాత 2025లో దాన్ని సవరించడంతో విద్యుదుత్పత్తిదారులకు బొగ్గు కేటాయింపులో మరింత పారదర్శకత, పోటీతత్వం చేకూరాయి.

విద్యుత్తు రంగం కాకుండా ఇతర వినియోగదారుల కోసం 2016లో ప్రవేశపెట్టిన లింకేజ్ వేలంపాటలతో సిమెంటు, ఉక్కు, స్పాంజ్ ఐరన్, క్యాప్టివ్ పవర్ వంటి పరిశ్రమలకు దీర్ఘకాలిక సరఫరా దిశగా పోటీ బాటను సృష్టించాయి. ఇనుమడించిన పారదర్శకత, సమర్థ కేటాయింపుల యంత్రాంగం వల్ల మొత్తం విద్యుత్ రంగ లింకేజీ సుమారు 643 టన్నులు కాగా, ఇతర రంగాల లింకేజీ సుమారు 119 టన్నులుగా ఉంది.

లింకేజీలు, ‘ఎఫ్ఎస్ఏ’ల ద్వారా దీర్ఘకాలిక డిమాండ్ తీరుతుండగా, ఇ-వేలం ద్వారా స్వల్పకాలిక అవసరాలు తీరుతున్నాయి. వినియోగదారులు, వ్యాపారులు, ఎగుమతిదారులు తదితరులంతా ఒకే వేదికపై పోటీలో పాల్గొనేందుకు ఇ-వేలం యంత్రాగాలు తోడ్పడతాయి. ఇవి స్వల్పకాలిక బొగ్గు అవసరాలను తీర్చడమేగాక దేశంలో శక్తిమంతమైన, గతిశీల తక్షణ మార్కెట్ల వృద్ధికీ దోహదం చేస్తున్నాయి. ఏటా 10,000 టన్నులకన్నా తక్కువ అవసరమున్న చిన్న ‘ఎంఎస్ఎంఈ’లకు ప్రభుత్వ ప్రతిపాదిత సంస్థల (ఎస్ఎన్ఏ) ద్వారా సేవల పొందే అవకాశం ఉంటుంది.

మొత్తం మీద ఈ మార్గాలన్నీ మరింత ప్రతిస్పందనాత్మక పంపిణీ వ్యవస్థను సృష్టించాయి. వివిధ రంగాలు, వ్యవధులలో వినియోగదారుల అవసరాలను మెరుగ్గా ప్రతిబింబించేలా బొగ్గు సరఫరాకు ఇది వీలు కల్పిస్తుంది.

బొగ్గు కొనుగోళ్లను సరళం, మరింత సమర్థం, వినియోగదారు హితంగా మార్చే దిశగా కృషి వల్ల కూడా బొగ్గు పంపిణీలో పరిణామశీల మార్పులు చోటుచేసుకున్నాయి.

ఇందులో భాగంగా విద్యుత్తు ‘ఎఫ్ఎస్ఏ’ల కోసం వీటి స్వరూపాన్ని సీఐఎల్ సవరించింది. ఇంతకుముందు సరఫరా చేసే ఇంధనం పరిమాణం (టన్నేజీ) ఆధారంగా ఒప్పందాలు కుదుర్చుకునే వారు. దీనికి భిన్నంగా ఇప్పుడు దేశంలో తొలిసారి వినియోగదారులకు స్థిరమైన పరిమాణంలో స్థూల దహన విలువ గల బొగ్గు సరఫరాపై ‘ఎఫ్ఎస్ఏ’లు రూపొందుతున్నాయి. చెల్లింపుల్లో జాప్యంపై వడ్డీని సీఐఎల్ సుమారు 14.65 నుంచి 8.25 శాతానికి తగ్గించింది. దీంతో ద్రవ్య లభ్యత మెరుగుపడి, విద్యుత్తు రంగంపై ఆర్థిక భారం తగ్గింది.

సీఐఎల్ 2014 నుంచి సుమారు 105 టన్నుల బొగ్గు లింకేజీని హేతుబద్ధీకరించింది. దీనివల్ల రవాణా వ్యయం తగ్గడమే కాకుండా దేశీయ బొగ్గు సమర్థ వినియోగం ద్వారా విద్యుత్తు రంగానికి ఏటా -7,500 కోట్లకు పైగా ఆదా కాగల అవకాశం ఉంది.

విద్యుదేతర రంగ వినియోగదారుల కోసం, ‘ఇ-బీజీ’ సదుపాయం, వేలానికి ముందే బొగ్గు నాణ్యత పరీక్ష, ఒకే పోటీదారు గుర్తింపుతో కింద బహుళ తుది వినియోగ ప్లాంట్ల నమోదు, రవాణా విధానాల్లో మరింత సౌలభ్యం తదితర చర్యలు కొనుగోలు ప్రక్రియను సులభం చేశాయి.

ఈ పరిణామంలో అధికశాతం ఇప్పుడు డిజిటల్ రూపేణా సాగుతోంది. ఈ మేరకు ఆన్‌లైన్ సమాచార వ్యవస్థలు, సమన్వయ సౌకర్యాలు, స్వతంత్ర నమూనా తనిఖీ ఏజెన్సీల పోర్టళ్లను కొనుగోలు-అమ్మకందారులతో అనుసంధానిస్తున్నారు. మరోవైపు ఫిర్యాదుల పరిష్కార పోర్టళ్లు, ఎస్ఏపీ అనుసంధానం, వినియోగదారు హిత వ్యవస్థలు సహా రైల్వే పోర్టళ్లతో అనుసంధానం కూడా చేపడుతున్నారు. ఉత్పత్తిదారులు, వినియోగదారులు, రవాణా సేవా ప్రదాతలు తమ కార్యాలయాల నుంచే సౌకర్యవంతంగా పరస్పరం సంభాషించుకునే విధానాన్ని ఈ చర్యలన్నీ రూపాంతరీకరించాయి. దీంతో బొగ్గు పంపిణీ ఇకపై తరలింపు ప్రక్రియకు పరిమితం కాదు. సరళ లభ్యత, పారదర్శకత, నిర్వహణ సౌలభ్యం అంతకంతకూ ఇనుమడిస్తోంది.

ఈ యావత్ ప్రస్థానంలో బొగ్గు ఉత్పాదన సగభాగం మాత్రమే. గని నుంచి వినియోగదారు దాకా బొగ్గు ఎలా తరలివెళుందనేదే మిగిలిన సగం. ఈ కోణంలో పరికిస్తే- రైలు రవాణా మార్గంలో బొగ్గు తరలింపు 2015-16లో 272.9 టన్నులు కాగా, 2025-26లో 414.0 టన్నులకు పెరిగి, సుమారు 52 శాతం వృద్ధి నమోదైంది. సగటు రేక్ లోడింగ్ రోజుకు సుమారు 212.8 నుంచి 338 రేక్‌లకు పెరిగి, దాదాపు 59 శాతం వృద్ధిని సూచిస్తోంది. గనుల సమీపంలోని వినియోగ దారులకు రోడ్డు మార్గంలో రవాణా 156.1 టన్నుల నుంచి 221.8 టన్నులకు పెరిగింది. ఇక మెర్రీ-గో-రౌండ్ (ఎంజీఆర్) వ్యవస్థల ద్వారా రవాణా 92.3 టన్నుల నుంచి 97.1 టన్నులకు పెరిగింది.తదుపరి దశ తొలి అంచె అనుసంధానం (ఎఫ్ఎంసీ)... యాంత్రిక లోడింగ్, సైలోలు, బహుళ రవాణా సాధనాలలో కేంద్రీకృతమైంది. ఈ మేరకు సీఐఎల్ 843 మెట్రిక్ టన్నుల ప్రణాళికబద్ధ సామర్థ్యంతో 72 ‘ఎఫ్ఎంసీ’ ప్రాజెక్టులను చేపట్టింది. దీంతో ప్రస్తుత 151 టన్నుల సామర్థ్యం గల 20 సీహెచ్‌పీ-సైలోలతో కలిపి, 2028-29 నాటికి యాంత్రిక, వేగవంతమైన లోడింగ్ సామర్థ్యం 994 టన్నులకు చేరగలదని అంచనా. బొగ్గు తరలింపును మరింత వేగవంతం, విశ్వసనీయంగానే కాకుండా భవిష్యత్ ఉత్పత్తి స్థాయిలకు అనుగుణంగా మార్చడమే ఈ పెట్టుబడుల ఉద్దేశం.

బొగ్గు ఉత్పత్తి-కే టాయింపులు, వినియోగదారుల డిమాండ్-అవసరాలకు తగినట్లుగా ఉండాలి. అలాగే ఉత్పత్తికి తగిన రవాణా సదుపాయాలు, భవిష్యత్ స్థాయి అనుగుణ మౌలిక సదుపాయాలు ఉండాలి. ఈ యావత్ ప్రక్రియ సరళంగా, వేగంగా, మరింత పారదర్శకంగా పూర్తి కావడంలో డిజిటల్ వ్యవస్థలు తోడ్పడుతున్నాయి.

ఈ విధంగా బొగ్గు పంపిణీ ప్రక్రియ ప్రధానంగా కేటాయింపుపై దృష్టి సారించే వ్యవస్థ నుంచి ఉత్పత్తి, సరఫరా, లభ్యత, రవాణా, వినియోగదారు అవసరాలను అనుసంధానించే ఒక సమీకృత వ్యవస్థగా పరిణామం చెందింది.దేశ ఇంధన అవసరాలు నానాటికీ పెరుగుతూనే ఉన్నాయి కాబట్టి, ఈ సమీకృత వ్యవస్థ బొగ్గు విలువ వ్యవస్థ అంతటా సీఐఎల్ మరింత చురుగ్గా, స్థిరంగా స్పందించే వెసులుబాటు కలుగుతుంది.దేశంలో విస్తరిస్తున్న ఇంధన, బొగ్గు, ఆర్థిక అవసరాలకు తగినట్లుగా గని నుంచి వివణి వైపు పటిష్ట యంత్రాంగంతో సీఐఎల్ మద్దతునిస్తోంది. ఈ మేర కు బొగ్గు సరఫరాలో విశ్వసనీయత, సామర్థ్యం, పారదర్శకతను నిరంతరం మెరుగుపరుస్తోంది.

# పరిశుభ్రత, అవగాహన, సామాజిక భాగస్వామ్య కార్యక్రమాలతో ‘స్వచ్ఛతా హీ సేవ 2026’ను నిర్వహిస్తోన్న ఎంసీఎల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25: మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎంసీఎల్) తన ప్రధాన కార్యాలయం, కార్యకలాపాలు నిర్వహిస్తున్న అన్ని ప్రాంతాల్లో 2026 సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు వివిధ రకాల పరిశుభ్రత కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, విద్యార్థుల భాగస్వామ్య వేడుకలు, సామాజిక సేవా కార్యక్రమాలతో ‘స్వచ్ఛతా హీ సేవ 2026’ను ఘనంగా నిర్వహిస్తోంది.

ఈ కార్యక్రమం ఉద్యోగులు, విద్యార్థులు, సమాజంలో బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ అవగాహన, సుస్థిర పద్ధతులను ప్రోత్సహిస్తూ స్వచ్ఛత అందరి సామూహిక బాధ్యత అనే సందేశాన్ని బలపర్చడమే లక్ష్యంగా పెట్టుకుంది.

సంబల్‌పూర్‌లోని ఎంసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులు స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. దీనితోనే ఈ క్యాంపెయిన్ ప్రారంభమైంది. పరిశుభ్రత, బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణ పట్ల సామూహిక భాగస్వామ్యం, అవగాహనను తెలియజేస్తూ ఎంసీఎల్ మహిళా ఉద్యోగులు ‘స్వచ్ఛతా రథ్’ను ప్రారంభించారు.

ఈ క్యాంపెయిన్‌లో భాగంగా క్షేత్రస్థాయిలో భాగస్వామ్యం, అవగాహనను పెంపొందించడానికి పాఠశాలలు, కాలనీలలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డీఏవీ పాఠశాలకు చెందిన దాదాపు 50 మంది విద్యార్థుల కోసం బలిబంధ వెల్త్ సెంటర్ (మెటీరియల్ రికవరీ కేంద్రం) సందర్శనను ఏర్పాటుచేసింది. ఇది ఘన వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాల విభజన, తగ్గించడం, పునర్వినియోగించడం, రీసైక్లింగ్ సూత్రాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించింది. తరగతి గది అభ్యాసాన్ని బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన ఆచరణాత్మక అవగాహనతో అనుసంధానించడమే ఈ కార్యక్రమానికి ఉన్న ముఖ్య ఉద్దేశం.

ఐఐఎం సంబల్‌పూర్‌లో ఉపన్యాస పోటీలు, బర్లాలోని ఎన్‌యూఐటీలో డిబేట్ పోటీలను ఎంసీఎల్ నిర్వహించింది. ఈ పోటీలలో ‘పరిశుభ్రత, సుస్థిరత, సుస్థిరాభివృద్ధిలో యువత పాత్ర’ అనే అంశాలపై చేపట్టిన చర్చల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా క్యాంపెయిన్ ఇంకా కొనసాగుతోంది. ఎంసీఎల్ ప్రధాన కార్యాలయం, కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ప్రాంతాల్లో 2026 అక్టోబర్ 2 వరకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికను రూపొందించారు.

స్వచ్ఛతా హీ సేవా 2026 ద్వారా అనుబంధ సంస్థలు, చుట్టుపక్కల సమాజాల్లో పరిశుభ్రత, పర్యావరణ బాధ్యత, సుస్థిర పద్ధతుల సంస్కృతిని మరింత బలోపేతం చేయడానికి ఎంసీఎల్ కృషి చేస్తోంది.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన వైరా మున్సిపల్ చైర్‌పర్సన్

ఖమ్మం, సెప్టెంబర్ 25: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు రాజీవ్‌నగర్‌లో భారీ వర్షాలతో ముంపునకు గురైన ప్రాంతాలను మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ గురువారం పరిశీలించారు. వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.వార్డు కౌన్సిలర్ వేముల శ్రావణి రత్నాకర్ సమాచారం మేరకు స్పందించిన చైర్‌పర్సన్.. మున్సిపల్ కమిషనర్ రామ చంద్రరావు, ఏఈ మాన్య, మేనేజర్ సుధీర్‌తో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిస్థితి పూర్తిగా చక్కబడే వరకు మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజలను ప్రభుత్వ హైస్కూల్‌కు తరలించి, వారికి అవసరమైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలు..




కరీంనగర్, సెప్టెంబర్ 25:ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న ఏఐకేఎంఎస్ నాలుగో జాతీయ మహాసభలు, బహిరంగ సభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వేరుగు చంద్రయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ కూడలిలో జాతీయ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ.. రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు. రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు సి2+50 శాతం విధానాన్ని అమలు చేయాలని కోరారు.

రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు 16 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య, ప్రధాన కార్యదర్శి ఆసిస్ మిట్టల్ తదితరులు ప్రసంగించనున్నట్లు వెల్లడించారు.

జిల్లా నుంచి రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రతినిధులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని చంద్రయ్య కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మల్లేశం, కోశాధికారి ఐ. రాజేశం, నాయకులు కాదాసి లింగమూర్తి, గుండు రాజయ్య, సీహెచ్ శంకర్, బాలకృష్ణ, బాబన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల ప్రభావం పై ప్రత్యేక చర్యలు

ఖమ్మం, సెప్టెంబర్ 25: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులో?ల గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంపై పురపాలక యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. వర్షాల వల్ల వార్డుల్లో తలెత్తిన డ్రైనేజీ సమస్యలు, మురుగునీటి ప్రవాహ పరిస్థితిని గురువారం మున్సిపల్ కమిషనర్ రామ చంద్రరావు, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డుల్లో మురుగునీరు నిలిచిపోకుండా తక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. స్థానికంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఆయా వార్డుల కౌన్సిలర్లకు సమాచారం అందించాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది అంతా ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. ఒకవైపు వినాయక నిమజ్జన కార్యక్రమాలు, మరొకవైపు వర్షాల నేపథ్యంలో పారిశుద్ధ్య పనుల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండామున్సిపాలిటీ కార్మికులు అనునిత్యం అందుబాటులో ఉండి విధులు నిర్వర్తిస్తున్నారని కమిషనర్, వైస్ చైర్మన్ వివరించారు. ప్రజలు కూడా పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు.

# సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించిన ఎమ్మెల్యేకు సన్మానం

## జీవో నంబర్ 3 పునరుద్ధరణ, ఉద్యోగాల్లో 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రస్తావన



ఆదిలాబాద్, సెప్టెంబర్ 25: గిరిజనుల సమస్యలపై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గళం వినిపించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను తుడుం దెబ్బ నాయకులు శుక్రవారం సన్మానించారు. గిరిజనులకు సంబంధించిన జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలని, పోలీస్ శాఖలో నియామకాల సందర్భంగా గిరిజనులకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించడంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తుడుం దెబ్బ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బొజ్జు పటేల్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం భవిష్యత్తులోనూ ఇదే విధంగా ముందుండి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాదిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క చిత్రు, ఉట్నూర్ మండల అధ్యక్షుడు సోయం శంకర్, నాయకులు మెస్రం ధనరాజ్, జైవంతరావు, ఆత్రం శ్యామ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో పారిశుద్ధ్యానికి కొత్త వాహనాలు

ఖమ్మం, సెప్టెంబర్ 25: వైరా మున్సిపాలిటీ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన నూతన పారిశుద్ధ్య వాహనాలను వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్, ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైరా పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం ద్వారా చెత్త నిర్వహణను సమర్థంగా చేపట్టి, పరిశుభ్రమైన వైరా పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు కూడా తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, కౌన్సిలర్లు ముళ్లపాటి విజయలక్ష్మి, ధీరావత్ వెంకటేశ్వర్లు, వేముల శ్రావణి, మోర్ శ్రీకాంత్, పణితి సైదులు, మున్సిపల్ మేనేజర్ సుధీర్, శీలం చంద్రశేఖర్‌రెడ్డి, వీరంశెట్టి సీతారాములు, ముళ్లపాటి సీతారాములు, వేముల రత్నాకర్, దానరి డానియల్, గుమ్మ రోశయ్య, ఏదునూరి సీతారాములు, పమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మోతెలో భారీ వర్షానికి ఇంటి గోడ కూలి.. పెను ప్రమాదం తప్పింది

నల్గొండ, సెప్టెంబర్ 25: మోతె మండల కేంద్రంలో గురువారం కురిసిన భారీ వర్షానికి ఒక నిరుపేద కుటుంబం నిరాశ్రయురాలిగా మిగిలింది.

మోతె గ్రామానికి చెందిన లింగాల లక్ష్మి, భర్త యాదగిరికి చెందిన పాత సిమెంట్ గోడల ఇల్లు వర్షానికి నాని ఒక్కసారిగా కూలిపోయింది.రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ఇంటి గోడలు తడిసి బలహీనపడ్డాయి. ఉదయం సమయంలో పెద్ద శబ్దంతో ఇంటి గోడ కూలిపోయింది. గోడ కూలిన శబ్దం విని చుట్టుపక్కల వారు వచ్చి చూశారు.

# రూ.1.01 లక్షలకు గణేశుడి లడ్డూ సొంతం

నల్గొండ, సెప్టెంబర్ 25: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మందోళ్లగూడెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు భక్తుల పూజలు అందుకున్న లంబోధరుడి నిమజ్జనానికి ముందు నిర్వహించిన ప్రసాదాల వేలం పాట స్థానికులను ఆకట్టుకుంది.

ఈ వేలం పాటలో స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని నెట్టు మౌనిక?శ్రీకాంత్ దంపతులు రూ.1,01,001 (లక్షా ఒక వెయ్యి ఒక రూపాయలు)కు దక్కించుకున్నారు. హోరాహోరీగా సాగిన వేలంలో వారు అత్యధిక ధరను చెల్లించి లడ్డూను సొంతం చేసుకున్నారు.



# ప్రత్యేక కార్యక్రమం 6: ఈ-వ్యర్థాలను తొలగించడం, స్క్రాప్ నిర్వహణ, పని ప్రదేశాల ఆధునీకరణే బొగ్గు మంత్రిత్వ శాఖ లక్ష్యం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25తన పరిధిలోని అన్ని పరిపాలనా కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)ల్లో ఈ-వ్యర్థాల క్రమబద్ధమైన సేకరణ, విభజన, శాస్త్రీయ పద్ధతిలో పారవేయడంపై దృష్టి సారిస్తూ... 2026 అక్టోబర్ 2 నుంచి 31 వరకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించేందుకు బొగ్గు మంత్రిత్వ శాఖ సన్నద్ధమవుతోంది. పర్యావరణం పట్ల బాధ్యతనూ, వ్యర్థాలను సంపదగా మార్చాలనే జాతీయ లక్ష్యం పట్ల తన నిబద్ధతనూ చాటి చెబుతూ.. నెల రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. దీనిలో కార్యాలయాల ఆధునీకరణకు, కార్యాలయ స్థలాలను సద్వినియోగం చేసుకోవడానికి, డిజిటలైజేషన్ను వేగవంతం చేయడానికి, స్క్రాప్ తొలగింపునకు ప్రాధాన్యం ఇస్తోంది. ఈ ప్రయత్నాల ద్వారా స్వచ్ఛమైన, సుస్థిరమైన, పౌర కేంద్రక పరిపాలనను పెంపొందించడం, విస్తృత సంస్థాగత వ్యవస్థలను బలోపేతం చేయడమే మంత్రిత్వ శాఖ లక్ష్యం.

ప్రత్యేక క్యాంపెయిన్-6 సన్నాహక దశలో భాగంగా 23.09.2026న డీడీజీ శ్రీమతి చేతన శుక్లా, డీఎస్ శ్రీ రాబిన్ గాంగ్టే, ఇతర అధికారులు లోక్ నాయక్ భవన్‌లోని రికార్డుల గదిని సమీక్షించారు. దీనిలో భాగంగా ఫైళ్లను క్రమపద్ధతిలో వర్గీకరించడం, కాలం చెల్లిన లేదా అవసరం లేని రికార్డులను గుర్తించి వాటిని తొలగిచడంపై దృష్టి సారించారు. తద్వారా రికార్డుల నిర్వహణను క్రమబద్ధీకరించడం, అవి అందుబాటులో ఉండేలా చూడటం, ఖాళీ అయిన స్థలాన్ని ఉత్పాదకంగా వినియోగించుకొనేలా చేయడమే దీని లక్ష్యం.

జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా, డబ్ల్యూసీఎల్ సంస్థ నాగపూర్‌లోని తన ప్రధాన కార్యాలయంలో ఈ?వ్యర్థాల నిర్వహణపై ఓ వీధినాటకాన్ని ప్రదర్శించింది. దీని ద్వారా ఈ?-వ్యర్థాల బాధ్యతాయుత సేకరణ, విభజన, రీసైక్లింగ్, శాస్త్రీయ పద్ధతిలో పారవేయడంపై అవగాహన కల్పించారు.

తన పరిదిలోని సీపీఎస్ఈలు, సీసీవోలు, సీఎంపీఎఫ్‌వోలతో కలసి స్వచ్ఛతా కార్యక్రమాల కోసం ప్రదేశాలను గుర్తించడం, స్క్రాప్‌ను, పనికిరాని వస్తువులను తొలగించడం, పెండింగులో ఉన్న సిఫారసులు, ఫిర్యాదులు, అప్పీళ్లను పరిష్కరించడం, స్థలం, రికార్డుల నిర్వహణను క్రమబద్ధీకరించడం లాంటి పనులను మంత్రిత్వశాఖ చురుగ్గా చేపడుతోంది. ఈ కార్యక్రమాలు కార్యాచరణ సామర్థ్యాన్ని, పారదర్శకతను, సమర్థమైన వ్యర్థాల నిర్వహణను బలోపేతం చేస్తున్నాయి. సుస్థిర పరిపాలనా విధానాల పట్ల ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయి.

# మిడిల్ క్లాస్ యూత్ మనోగతం

సమాజంలో రోజులు గడిచే కొద్ది కొన్ని, సంవత్సరాలు మారే కొద్ది మరెన్నో మారుతాయి. వాటి ప్రభావం సమాజంలో ఉన్న మనుషులమీద ఆధారపడి ఉంటుంది. కానీ ఏది మారినా పేద,మధ్యతరగతి ,ధనవంతులు అనే మూడు వర్గాలలో మాత్రం మార్పు రాకపోవడమే కాదు అసలు లేకుండా ఉందానే ప్రశ్నకు సమాధానం ఎప్పటికి అంతుచిక్కాదు.మిడిల్ క్లాస్ కుటుంబాలలో ప్రతి పనిని ఒక గట్టి సంకల్పంతో మొదలు పెట్టి ఎలాంటి పరిస్థితులు ఎదురైన ఆత్మవిశ్వాసంతో పూర్తి చేసేందుకు నిర్విరామంగా శ్రమిస్తారు.ఈ మధ్య తరగతి కుటుంబాలలోని మనుషులు వారికి ఉన్నదాంట్లో సంతోషం వెతుక్కుంటూ ఉన్నంతగా ఎదగడానికి అనునిత్యం ప్రయత్నాలు చేస్తూనేఉంటారు. మిడిల్ క్లాస్ కుటుంబాలలో ఉన్న యూత్ ఆలోచనాల పర్వం వినూత్నంగా ఉంటుంది. చిన్నప్పటి నుండే ఎన్నో ఆశలతో మొదలైన జీవితాలతో ప్రారంభం అయి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ,కళాశాలలో ,యూనివర్సిటీ లలో కష్టపడి చదువుకుంటారు. మిడిల్ క్లాస్ యూత్ ప్రతినిత్యం కుటుంబం ఆటుపోట్లను నిశితంగా గమనిస్తూ గమ్యాన్ని నిర్ధేశించుకుంటారు. ఉన్నతమైనఆలోచనాలు ఎన్నో , వాటిని అందుకోవాలని ఉన్న వారికి ఉన్న పరిస్థితులు, వాటికి తోడు కొందరు మనుషులు చేరి దూరం చేస్తూనే ఉంటారు.అయిన ఆత్మవిశ్వాసం వారి స్వంతం. మనోధైర్యం వారికి ఉన్న గుణం. మిడిల్ క్లాస్ యువకులపై అతిగా ప్రభావం చూపేవి కుటుంబ ఆర్థికపరమైన విషయాలు,సమాజంలో ఉన్నోళ్లు కాదు అనే చూపు అయిన అన్నింటినీ అర్థం చేసుకుని సానుకూలమైన కాలం కోసం,సరియైన అవకాశాల కోసం ఎదురుచూపులో ఆనందం వెతుక్కుంటూ ముందుకెళ్తారు. ఈ యువకులు ప్రపంచంలో చిన్న చిన్న ఆనందాలను స్నేహితులలో, గంధబంధువులలో, వారికున్న పరిచయాలలో సృష్టించుకుంటారు.ఏదోఒకటి సాధించాలనే తపన ఉన్న అట్టి ఆలోచనలను ముందుకు సాగనివ్వని ఎన్నో పరిస్థితులు వెంబడిస్తాయి.డిగ్రీ,పీజీ లతో పాటు ఎన్నో ఉన్నత చదువులలో ముందుండెది వీళ్లే అయిన సరియైన వసతులు,అవసరమైన ఆర్థిక వనరులు లేక మధ్యలోనే నీరుగారిపోతుంటారు.ప్రభుత్వ ఉద్యోగాలకోసం పోటి పడుతూ పలు నగరాలలో అద్దె రూంలో ఉంటూ అందుబాటలో ఉన్న పార్ట్ టైం జాబ్ లు చూస్తూ ప్రభుత్వ ఉద్యోగులైన ఘనులు కూడా మిడిల్ క్లాస్ యూత్ లో ఉన్నారు. వీరి పై ప్రేమ,అమ్మాయిల ప్రభావం ఉన్న చాలా వరకూ వారికి ఉన్న పరిస్థితుల మీద అది చాలా చిన్నదిగా కనిపిస్తుంది. మిడిల్ క్లాస్ యూత్ మదిలో మనకంటూ ఒక గుర్తింపు,ఒక స్థాయి ఉండాలనే ఆలోచనలే వారిని ఏదో ఒక రోజు గొప్ప గమ్యానికి చేరవేస్తుంది.కుటుంబపరంగా ,సమాజం పరంగా ఎన్నో ఒత్తిడులు వెంటాడుతున్న దేనికి అదిరిపోకుండా వాటి అంతు చూసి అంతం చేయాలనే సత్తా వారికి ఉన్న నైజం. మిడిల్ క్లాస్ యూత్ వారి ఆలోచనలకు అనుకూలమైన పరిస్థితులను ఏర్పరుచుకుంటారు.వారికి ఉన్న మంచి వ్యక్తిత్వం, మాటతీరు, అలవాట్లు, ప్రవర్తన వలన సమాజంలో ఉన్న గొప్ప వ్యక్తుల సహాయసహకారాలు, సలహాలు ఎల్లప్పుడూ ఉంటాయి. మిడిల్ క్లాస్ యూత్ కి వారికి ఉన్న జ్ఞానం , వివేకం, తెలివి ఆయుధాలుగా అనునిత్యం రక్షిస్తాయి. మిడిల్ క్లాస్ అంటే చిన్న చూపుగా చూస్తారు కానీ అది ఒక ఆత్మవిశ్వాసపు మనిషిగా మార్చే మీడియం. మనకు తెలిసిన తెలుగు, ఇంగ్లీష్, హిందీ అనబడే పలు రకాల మీడియంలు భాషను నేర్పిస్తే మిడిల్ క్లాస్ అనేది మనిషిగా ఎలా బతకాలనేది నేర్పిస్తుంది.జీవితంలో ఎదురైన ఒడిదొడుకులను ఎలా ఎదుర్కొవాలో తెలిసేలా చేస్తుంది.ఏది ఏమైనా మనిషికి ఒక లక్ష్యాన్ని గుర్తుచేసి దాని సాధనకై శ్రమించే ఆలోచనాలు జనింపచేసేది మిడిల్ క్లాస్.



-వంశీకృష్ణ గౌడ్ బండి
8688063096

# భీంగల్‌లో ఘనంగా వందేమాతరం సామూహిక గానం



నిజామాబాద్, సెప్టెంబర్ 25:శ్రీ సరస్వతీ విద్యామందిర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల ఆవరణలో వందేమాతరం సామూహిక గాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వందేమాతరం గేయాన్ని పూర్తిస్థాయిలో సామూహికంగా ఆలపించారు.వందేమాతరం గేయం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజల్లో జాతీయ భావాన్ని, ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు. వందేమాతరం నినాదం ప్రారంభమై 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గేయం చారిత్రక ప్రాధాన్యత, జాతీయోద్యమంలో దాని పాత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన కార్యదర్శి జి. నర్సయ్య, సంయుక్త కార్యదర్శి పి. మనోహర్, ప్రధానాచార్యులు పి. సాయి చరణ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జె. నర్సారెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాచన్‌పల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కామారెడ్డి, సెప్టెంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండలం బాచన్‌పల్లి గ్రామంలో అర్హులైన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ వెన్నెల బాలమణి జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నలుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.68 వేల విలువైన చెక్కులను సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కావడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు వంశీ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అరిగెల జనార్దన్, మాజీ సర్పంచ్ రాజేందర్‌గౌడ్, ఉపసర్పంచ్ చందుశెట్టి, పృథ్వి, రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లెందు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ స్థల సర్వే ప్రక్రియ పరిశీలన

## -సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అంకిత్ ఆదేశం

ఖమ్మం, సెప్టెంబర్ 25: ఇల్లెందు నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం ప్రతిపాదించిన సర్వే నంబర్ 549/1లోని స్థలంలో చేపడుతున్న సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాఠశాల నిర్మాణం కోసం ప్రతిపాదించిన స్థలానికి సంబంధించి కొంతమంది రైతులు తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలతో కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు చేపడుతున్న సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సర్వే నంబర్ 549/1లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం 20 ఎకరాల స్థలాన్ని ప్రతిపాదించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా సంబంధిత రెవెన్యూ రికార్డులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ వివరాలు, పాత నక్షాలు, పాస్‌బుక్‌లు, భూ భారతి రికార్డులను పరిశీలించారు. రికార్డుల్లో నమోదైన వివరాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో భూమి విస్తీర్ణం, సరిహద్దులు, వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. స్థలానికి సంబంధించిన పాత రికార్డులు, సర్వే వివరాలు, నక్షాలు, ఇతర పత్రాలను సమగ్రంగా పరిశీలించి క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోల్చాలని అధికారులను ఆదేశించారు.సర్వే సందర్భంగా అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు తమ వద్ద ఉన్న పాత పాస్‌బుక్‌లు, భూ సంబంధిత పత్రాలను కలెక్టర్‌కు చూపించారు.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో భారత్ భాగస్వామ్యం విస్తరిస్తోంది- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో భారత్ భాగస్వామ్యం విస్తరిస్తోందనీ, ప్రపంచ విలువ, సరఫరా వ్యవస్థల్లో దేశ భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన 13వ పీఏఎఫ్ఐ వార్షిక సదస్సు-2026 లీడర్‌షిప్ డైలాగ్‌లో ఆయన ప్రసంగించారు. భవిష్యత్తులో 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందనే అంచనాల నేపథ్యంలో ఆ హోదాలోనే వివిధ దేశాలతో వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య చర్చలు చేపడుతోందని ఆయన తెలియజేశారు..

ప్రస్తుతం 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ప్రపంచ దేశాలతో భారత్ చర్చలు చేపడుతోందని శ్రీ గోయల్ తెలిపారు. కొనుగోలు శక్తి సమానత్వం ప్రాతిపదికన సుమారు 20 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం నిలిచిందని వివరించారు. భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగే క్రమంలో ఈ రెండు ప్రమాణాల మధ్య ఉన్న అంతరం తగ్గుతుందని ఆయన చెప్పారు.

మారుతున్న దేశ ఆర్థిక స్థితిగతులు, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానాన్ని మరింత పటిష్ఠం చేయాలనే లక్ష్యాన్ని వాణిజ్య చర్చల్లో భారత్ అనుసరిస్తున్న విధానం ప్రతిబింబిస్తోందని మంత్రి తెలియజేశారు. వస్తువులు, సేవలు, పర్యాట కులు, విద్యా సంస్థలు, క్రీడలకు నిరాటంకంగా రాకపోకలను మరింత సులభతరం చేయడానికి విస్తృత ఆర్థిక భాగస్వామ్యాలకు ఉన్న సామర్థ్యాన్ని ఆయన వివరించారు.కెనడా, చిలీ, పెరూ, సదరన్ ఆఫ్రికన్ కస్టమ్స్ యూనియన్ (ఎస్ఏసీయూ), మెక్సికో, మాల్దీవు లు, యురేషియా, మధ్య ఆసియా, రష్యా, గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ), ఇజ్రాయెల్ దేశాలతో భాగస్వామ్యాలతో సహా ఆయా దేశాలతో సంప్రదింపులు కొనసా గుతున్నాయని శ్రీ గోయల్ అన్నా రు. ప్రపంచ విలువ ఆధారిత, సరఫరా వ్యవస్థల్లో భారతదేశానికి ఉన్న భాగస్వామ్య అవకాశాలను విస్తరించడం, వస్తు, సేవల రవాణాను సులభతరం చేయడమే ఈ సంప్ర దింపుల లక్ష్యమని తెలియ జేశారు. వచ్చే అయిదేళ్లలో భార తదేశ సెమీకండక్టర్ విని యోగ ం వార్షికంగా 150 బిలి యన్ డాలర్లను అధిగమిస్తుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

# 14వ తూర్పు ఆసియా దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో, 23వ ఆసియాన్-భారత్ ఆర్థిక మంత్రుల సంప్రదింపుల్లో పాల్గొన్న భారత్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి శ్రీ నితిన్ కుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన 14వ తూర్పు ఆసియా దేశాల శిఖరాగ్ర సదస్సు ఆర్థిక మంత్రుల సమావేశం (ఈఏఎస్-ఈఎంఎం), 23వ ఆసియాన్-భారత్ ఆర్థిక మంత్రుల సంప్రదింపుల్లో పాల్గొంది.

ఈ సమావేశంలో బ్రూనై, కంబోడియా, ఇండోనేషియా, లావోస్, మలేషియా, మయన్మార్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయిలాండ్, తైమూర్-లెస్టె, వియత్నాం... మొత్తం 11 ఆసియాన్ దేశాల ఆర్థిక మంత్రులు, వారి ప్రతినిధులతో పాటు భారత్, ఆస్ట్రేలియా, చైనా, జపాన్, న్యూజిలాండ్, కొరియా, రష్యా, యునైటెడ్ స్టేట్స్ వంటి ఈఏఎస్ భాగస్వామ్య దేశాలు పాల్గొన్నాయి.

ప్రస్తుత ప్రాంతీయ, ప్రపంచ ఆర్థిక పరిణామాలపై వివిధ దృక్పథాలను పరస్పరం పంచుకునేందుకు ఈ సమావేశాలు దోహదపడ్డాయి. వాణిజ్యం, పెట్టుబడులపై ప్రభావాల గురించి 2027 సంవత్సరానికి సంబంధించి ప్రాంతీయ, ప్రపంచ ఆర్థిక దృక్పథంపై ఆసియాన్ సెక్రటేరియట్ వివరణను ఇచ్చింది.

"ఈఏఎస్ ప్రాంతం తదుపరి వృద్ధికి ఊతం: ఇంధన భద్రత, పారిశ్రామిక సమూహాల కోసం సమగ్ర విధానం" పేరుతో ఎకనామిక్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఆసియాన్ అండ్ ఈస్ట్ ఆసియా (ఈఆర్ఐఏ) పత్రాన్ని సమర్పించింది. ఇంధన మౌలిక సదుపాయాలు, డిజిటల్, పారిశ్రామిక డిమాండ్, సమన్వయంతో కూడిన వాణిజ్య, పెట్టుబడి విధానాలను ఒకచోట చేర్చుతూ ఇంధన భద్రత, పారిశ్రామిక సమూహాల కోసం సమగ్ర విధానాన్ని ఈ పత్రం రూపుపొందించింది.

ఆసియాన్-భారత్ ఆర్థిక మంత్రుల సంప్రదింపుల సందర్భంగా బలమైన వాణిజ్య భాగస్వామ్యాలను పెంపొందించేందుకు, ప్రాంతీయ వాణిజ్య ఒప్పందాలు పరస్పరం ప్రయోజనకరంగా ఉండేలా చూడటానికి భారత్ నిబద్ధతను స్పష్టం చేసింది. ఈ చర్చల్లో భాగంగా వాణిజ్య అసమతుల్యతలను పరిష్కరించేందుకు, మెరుగైన వాణిజ్య రాకపోకలను సులభతరం చేసేందుకు ఉద్దేశించిన ఆసియాన్-ఇండియా వస్తువుల వాణిజ్య ఒప్పందం (ఏఐటీఐజీఏ) కొనసాగుతున్న సమీక్షపై ప్రత్యేక దృష్టి సారించింది.

2025-26లో భారత్-ఆసియాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 128.38 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుంది. భారతదేశ మొత్తం ప్రపంచ వాణిజ్యంలో ఆసియాన్ వాటా 10.55 శాతంగా ఉండటం... భాగస్వామ్య ప్రాముఖ్యతను స్పష్టం చేస్తోంది.

ఏఐటీఐజీఏ సమీక్ష ఫలితం ఇరువర్గాలకు పరస్పర ప్రయోజనకరంగా ఉండేలా చూస్తామని భారత్ నిబద్ధతను స్పష్టం చేసింది. ఈ ఒప్పందాన్ని మరింత సమర్థవంతంగా, ప్రభావవంతంగా, వినియోగదారులకు అనుకూలంగా, వ్యాపారాలకు సులభతరంగా మార్చటమే దీని లక్ష్యం.

ఈ సమావేశాల సందర్భంగా ఫిలిప్పీన్స్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న భారత పారిశ్రామికవేత్తలతో సెప్టెంబర్ 22, 2026న భారత ప్రతినిధి బృందం సమావేశమైంది. వస్తు, సేవల ఎగుమతిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలు జరిపింది. సెప్టెంబర్ 23, 2026న నిర్వహించిన ఆసియాన్-ఇండియా బిజినెస్ ఫోరం-2026లో కూడా ఈ ప్రతినిధి బృందం పాల్గొంది.

# వినియోగదారులకు ఊరట: కీలక వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని తగ్గించిన కేంద్రం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:అంతర్జాతీయ మార్కెట్‌లో వంట నూనెల ధరలు విపరీతంగా పెరగడంతో దేశంలో కూడా నూనె ధరలు భారీగా పెరిగాయి. దీనివల్ల ఉత్పన్నమయ్యే ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయంగా వంట నూనెల ధరలను నియంత్రించడంతోపాటు వినియోగదారులకు ఉపశమనం కల్పించడమే లక్ష్యంగా దిగుమతి చేసుకునే ప్రధాన ముడి వంట నూనెలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని (ప్రాథమిక దిగుమతి సుంకాలు) కేంద్రం తగ్గించింది.

ముడి నూనెలపై ఉన్న ప్రాథమిక దిగుమతి సుంకాన్ని ప్రభుత్వం తగ్గించింది. క్రూడ్ సన్‌ఫ్లవర్ (ముడి పొద్దుతిరుగుడు) నూనెపై ఉన్న 10 శాతం సుంకాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే క్రూడ్ సోయాబీన్ నూనె, క్రూడ్ పామాయిల్‌పై ఉన్న సుంకాన్ని 10 శాతం నుంచి 5 శాతానికి తగ్గించింది. ముడి నూనెలతో పాటు శుద్ధి చేసిన నూనెలపై ఉండే సుంకాన్ని కూడా తగ్గించింది. ముడి, శుద్ధి చేసిన వంట నూనెల మధ్య దిగుమతి సుంకంలో 19.25 శాతం వ్యత్యాసాన్ని యథాతథంగా కొనసాగించింది.

అంతర్జాతీయ వంట నూనెల ధరలు పెరగడం, దాని ఫలితంగా దేశీయంగా దిగుమతి చేసిన నూనెల వ్యయం, రిటైల్ ధరలు పెరగడాన్ని పరిగణనలోకి తీసుకుని సుంకాలను సవరించింది. దిగుమతి చేసుకునే వంట నూనెల మొత్తం వ్యయంలో దిగుమతి సుంకాలే కీలక భాగంగా ఉంటాయి. ఇవి దేశీయ మార్కెట్‌లో వంట నూనెల ధరలపై ప్రభావం చూపుతాయి.

ముడి వంట నూనెలపై ప్రాథమిక దిగుమతి సుంకం తగ్గించడం వల్ల వాటిని దిగుమతి చేసుకునే మొత్తం ఖర్చు తగ్గుతుందని, దేశీయ సరఫరా వ్యవస్థలో ఈ ప్రయోజనం వినియోగదారులకు ఉపశమనం కల్పిస్తుందని భావిస్తున్నారు. ఆహార ధరల పెరుగుదలను, నిత్యావసరాల ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను అరికట్టాలనే లక్ష్యానికి ఈ చర్య దోహదపడనుంది.

దేశీయ రిఫైనింగ్ సామర్థ్య వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు, శుద్ధి చేసిన వంట నూనెలను అధికంగా దిగుమతి చేసుకోవడాన్ని తగ్గించేందుకు ముడి, శుద్ధి చేసిన వంట నూనెల మధ్య దిగుమతి సుంకంలో వ్యత్యాసాన్ని ప్రభుత్వం కొనసాగించింది. ఈ చర్య దేశీయ శుద్ధి కర్మాగారాలకు సమానమైన పోటీ వాతావరణాన్ని కల్పించడంతో పాటు, దేశంలోనే విలువను పెంచే ప్రక్రియ కొనసాగేందుకు తోడ్పడుతుందని అంచనా. దిగుమతి సుంకం తగ్గించడం వల్ల కలిగే పూర్తి ప్రయోజనం వినియోగదారులకు చేరేలా చూడాలని వంట నూనెల సంఘాలు, పరిశ్రమ భాగస్వాములకు ప్రభుత్వం సూచనలు జారీ చేసింది.

దిగుమతి చేసుకున్న నూనెల మొత్తం ఖర్చు తగ్గడానికి అనుగుణంగా పంపిణీదారులకు విక్రయించే ధరలను (పీటీడీ), గరిష్ఠ రిటైల్ ధరలను (ఎంఆర్‌పీ)లను వెంటనే తగ్గించాలని పారిశ్రామిక వర్గాలను ప్రభుత్వం కోరింది. ధరల తగ్గింపును ఆలస్యం చేయకుండా అమలు చేసేలా తమ సభ్యులకు సూచించాలని వంట నూనెల సంఘాలను కోరింది.

అంతర్జాతీయ వంట నూనెల మార్కెట్లలో, దేశీయ ధరల్లో చోటుచేసుకునే మార్పులను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. రైతులు, దేశీయ వంటనూనె పరిశ్రమకు సమతుల్య విధాన వాతావరణాన్ని కల్పిస్తూనే, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుంది.

# నిమజ్జన బందోబస్తులో పోలీసులకు రోడ్డు ప్రమాదం

## ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలు

కరీంనగర్, సెప్టెంబర్ 25:గణేశ్ నిమజ్జనం సందర్భంగా బందోబస్తు విధుల్లో ఉన్న ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. కరీంనగర్ త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్లు శివకుమార్, రాజరత్నం గురువారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఆదర్శనగర్ బోర్డు వద్ద ట్రాఫిక్ మళ్లింపు విధులు నిర్వహిస్తున్నారు.

ఈ క్రమంలో చొప్పదండి వైపు వెళ్తున్న హ్యుందాయ్ క్రెటా కారు (టీ 11 ఇఒ 8787) అజాగ్రత్తగా నడుపుతూ పోలీసుల ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కానిస్టేబుళ్లకు తల, కాళ్లకు రక్తస్రావ గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

కారు డ్రైవర్ గాసికంటి అరవింద్‌కు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష నిర్వహించగా.. 39 ఎంజీ/100 ఎంఎల్ మద్యం ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ తిరుమల గౌడ్ తెలిపారు.

# అణు వినాశనపు గుణపాఠం నుండి విశ్వశాంతి స్వప్నం వైపు

## మానవాళి మనుగడకు నిరంతరం హెచ్చరికగా నిలిచే ఒక చారిత్రక దినం ఆగస్ట్ 6.

చరిత్ర గర్భంలో కొన్ని తేదీలు కేవలం క్యాలెండర్ లోని సంఖ్యలుగా మిగిలిపోవు; అవి మానవజాతి మొత్తం ఉనికిని ప్రశ్నిస్తూ, భవిష్యత్తు తరాలకు ఒక తీవ్రమైన హెచ్చరికలా నిలుస్తాయి. అలాంటి మహా వినాశకరమైన, అత్యంత బాధాకరమైన జ్ఞాపకాలను మోసుకొచ్చే రోజే ఇది . సరిగ్గా ఎనిమిది దశాబ్దాల క్రితం, ఒకే ఒక్క నిమిషంలో లక్షలాది మంది ప్రాణాలను బలిగొన్న అణు దాడి మానవ నాగరికతపై వేసిన చెరగని మచ్చ అది. అయితే, ఆ దుర్ఘటన కేవలం మరణాల సంఖ్యతో ఆగిపోలేదు; అది ప్రపంచ దేశాల మధ్య శాంతి, అహింస, నిరాయుధీకరణ ప్రాముఖ్యతను తీవ్రంగా పునరాలోచించేలా చేసింది. ఈ నేపథ్యంలో, భయంకరమైన ఆయుధాల నీడలో భయంతో బతుకుతున్న ఈ ప్రపంచానికి, పరస్పర విద్వేషాలను విడనాడి శాంతి మార్గంలో నడవాల్సిన అవసరాన్ని ఈ రోజు ప్రతి ఏటా ప్రపంచానికి గుర్తుచేస్తూనే ఉంటుంది.

## కాలగర్భంలో కాలిపోయిన క్షణం: హిరోషిమా విషాద జ్ఞాపకాలు

మానవ మేధస్సు ఎల్లప్పుడూ విజ్ఞానాన్ని, సృష్టిని వెతుక్కుంటుంది. కానీ, అదే మేధస్సు విధ్వంసక మార్గంలో పయనిస్తే ఎంతటి ప్రళయం సృష్టిస్తుందో చెప్పడానికి 1945 ఆగష్టు ఆరవ తేదీ ప్రత్యక్ష సాక్ష్యం. ప్రపంచ యుద్ధం తుది దశకు చేరుకున్న తరుణంలో, జపాన్ దేశంలోని హిరోషిమా నగరంపై మానవ చరిత్రలోనే తొలిసారిగా అణుబాంబును ప్రయోగించారు.

ఆ నల్లటి ఉదయం: ఉదయం ఎనిమిది గంటల పదిహేను నిమిషాల ఆ క్షణంలో, ఆకాశంలో సూర్యుడు ఒక్కసారిగా వేల రెట్లు ప్రకాశవంతంగా విస్ఫోం తనం చెందినట్లుగా మారిపోయింది. ఆ తరువాత క్షణంలో ఉత్పన్నమైన భీకరమైన వేడికి, రేడియోధార్మిక కిరణాలకు ఆ నగరం క్షణాల వ్యవధిలో బూడిదెప్పగా మారింది.

కనిపించని మృత్యువు: ఆ బాంబు ధాటికి తక్షణమే ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యే వేలల్లో ఉంటే, ఆ తరువాత దశాబ్దాల పాటు రేడియోధార్మికత (ఖీజీటతిజీబితినీని) ప్రభావంతో క్యాన్సర్లు, వికలాంగ జననాలు, అంతుచిక్కని వ్యాధులతో మరణించిన వారి సంఖ్య అంతులేనిది.

తల్లిదండ్రులు పిల్లలను, పిల్లలు తల్లిదండ్రులను పోగొట్టుకుని దిక్కుతోచని స్థితిలో రోదించిన ఆ దృశ్యాలు కేవలం ఒక దేశానికి సంబంధించినవి కావు; అవి మొత్తం మానవాళి గుండెల్లో పూడ్చలేని గాయాలు.

## అణు యుగపు నీడలో ప్రపంచ భద్రత – మారుతున్న సమీకరణాలు

హిరోషిమా విషాదం కేవలం జపాన్ పై జరిగిన దాడి మాత్రమే కాదు, అది ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగానికి ఒక నైతిక పరీక్ష. సైన్స్ మనుషుల సౌకర్యం కోసం ఉండాలి కానీ, సర్వనాశనం చేయడానికి కాదనే సత్యాన్ని ఆ ఘటన ప్రపంచానికి చాటిచెప్పింది.

నిరాయుధీకరణ ఉద్యమాలు: అణుబాంబుల భీభత్సాన్ని ప్రత్యక్షంగా చూసిన ప్రపంచ దేశాలు, భవిష్యత్తులో ఇలాంటి వినాశనం మళ్లీ పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో అంతర్జాతీయ స్థాయిలో నిరాయుధీకరణ కోసం గళం ఎత్తాయి. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఎన్నో శాంతి ఒప్పందాలు రూపుదిద్దుకున్నాయి.

శాంతియుత సహజీవనం: "పరమాణువు శాంతియుత ప్రయోజనాలకే" అనే నినాదం తెరపైకి వచ్చింది. విద్యుత్ ఉత్పత్తి, వైద్య రంగం వంటి సానుకూల అంశాలలో అణు శక్తిని వినియోగించుకోవాలనే ఆలోచన బలపడింది. అయితే, నేటికీ ప్రపంచ దేశాల వద్ద ఉన్న అణు ఆయుధాల నిల్వలు చూస్తే, మానవాళి ఎప్పుడూ ఒక అంచునే నడుస్తోందనే భయం వెంటాడుతూనే ఉంది.

## యుద్ధాల వ్యర్థత: నేటి భౌగోళిక రాజకీయాల దృశ్యంలో పరిశీలన

ఇరవయ్యో శతాబ్దపు ఆరంభంలో రెండు ప్రపంచ యుద్ధాలను చూసిన మానవాళి, ఇకపై ప్రపంచం ఎప్పుడూ యుద్ధాల వైపు వెళ్లదని భావించింది. కానీ, ఇరవై మొదటి శతాబ్దపు నేటి ఆధునిక కాలంలో కూడా ఎక్కడో ఒకచోట యుద్ధ మేఘాలు కమ్ముకుంటూనే ఉన్నాయి.

వినాశకరులైన కొత్త ఆయుధాలు: సాంకేతికత ఎంత పెరిగితే, విధ్వంసక శక్తి అంతకంటే వేగంగా పెరుగుతోంది. కేవలం అణుబాంబులే కాకుండా, కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత డ్రోన్లు, రసాయన ఆయుధాలు, సైబర్ యుద్ధాలు నేడు ప్రపంచాన్ని భయపెడుతున్నాయి.

ఆర్థిక మరియు సామాజిక మూల్యం: యుద్ధాలు ఎవరికీ విజయాన్ని అందించవు; కేవలం శ్మశానాలను మాత్రమే మిగులుస్తాయి. ఒక యుద్ధం వల్ల కోల్పోయే ప్రాణాలు, అనాథలయ్యే పిల్లలు, నిర్వాసితులయ్యే లక్షలాది కుటుంబాల వేదన లెక్కకట్టలేనిది. ఈ సత్యాన్ని గ్రహించడమే మానవత్వానికి అసలైన గెలుపు.

4. శాంతిని స్థాపించడంలో యువత, పౌర సమాజం పాత్ర

యుద్ధాలను రాజేసేది పాలకుల స్వార్థ రాజకీయాలైతే, వాటి బలైపోయేది అమాయక ప్రజలే. అందుకే, శాంతి స్థాపన అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్క పౌరుడి నైతిక కర్తవ్యం.

చారిత్రక స్పృహను పెంపొందించడం: గతంలో జరిగిన తప్పులను, వాటి దుష్పరిణామాలను నేటి యువతకు తెలియజేయడం అత్యంత ముఖ్యం. జ్ఞాపకాలను సజీవంగా ఉంచడం ద్వారానే భవిష్యత్తులో అలాంటి హింస పునరావృతం కాకుండా అడ్డుకోగలం.

సంభాషణ మరియు కరుణ: విద్వేష భావాలను రెచ్చగొట్టే శక్తులకు వ్యతిరేకంగా, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకునే సంస్కృతిని పెంపొందించాలి. సరిహద్దులు వేరైనా, మనుషులందరి రక్తమూ ఒకటే అనే సత్యాన్ని చాటే విశ్వమానవ సౌభ్రాతృత్వ భావనను బలోపేతం చేయాలి.

కాలం ఎంత ముందుకు వెళ్లినా, సాంకేతికత ఎంత శిఖరాగ్రానికి చేరుకున్నా, మనుషుల మధ్య ప్రేమ, కరుణ, శాంతి లేకపోతే ఆ ప్రగతికి ఎలాంటి విలువ ఉండదు. హిరోషిమా బూడిద నుంచి పుట్టుకొచ్చిన శాంతి పావురాల ఆకాంక్ష నేటికీ సజీవంగానే ఉంది. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, ఆందోళన లేని, ప్రశాంతమైన ప్రపంచాన్ని అందించడమే మనం గత తరాలకు చెల్లించాల్సిన అసలైన రుణం. విధ్వంసకర ఆయుధాల మాయ నుంచి భూగోళాన్ని విముక్తం చేసి, అందరూ కలిసి హాయిగా జీవించగల ఒక సుందర లోకాన్ని నిర్మించడమే ఈ ప్రత్యేక సందర్భం మనకు అందించే నిత్యసత్యమైన సందేశం!



-డా. చిట్యాల రవీందర్,
7798891795

# దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఘన నివాళులు



ములుగు, సెప్టెంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): ములుగు మండల కేంద్రంలో భారతీయ జనసంఘ్ పూర్వ అధ్యక్షులు, మహనీయులు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమం బీజేపీ ములుగు మండల అధ్యక్షులు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించగా, బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు ×సిరికొండ బలరాం ముఖ్య× అతిథిగా హాజరై మాట్లాడుతూ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ దేశం, సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని అన్నారు.

సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు అందాలనే లక్ష్యంతో ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతా వాదం సిద్ధాంతం నేటికీ ఎంతో ప్రాసంగిక మని తెలిపారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ప్రతి బీజేపీ కార్యకర్త స్ఫూర్తిగా తీసుకొని దేశ సేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా జవహర్ లాల్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లె శోభన్,మహిళా మోర్చా అధ్యక్షురాలు కొర్ర సుమలత , పట్టణ అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ , జిల్లా నాయకులు ఎల్కతుర్తి శ్రీహరి మండల కార్యదర్శి యాట సాగర్ , లేబర్ సెల్ కన్వీనర్ అజ్మీరా రతన్ తదితరులు పాల్గొని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారికి ఘన నివాళులు అర్పించారు.

# చదువుకున్న పాఠశాలకు చేయూత



రామగిరి ప్రభుత్వ బాలుర పాఠశాల అభివృద్ధికి వైఆర్‌పీ ఫౌండేషన్ అధినేత ఏలిశాల రవిప్రసాద్ చేయూత.. మరుగుదొడ్ల నిర్మాణానికి హామీ

నల్లగొండ, సెప్టెంబర్ 25 : తాను చదువుకున్న నల్లగొండ పట్టణంలోని రామగిరి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిని పూర్వ విద్యార్థిగా తన బాధ్యతగా భావిస్తున్నానని వైఆర్‌పీ ఫౌండేషన్ అధినేత ఏలిశాల రవిప్రసాద్ అన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే తన సొంత నిధులతో రూ. 1,50,000/- విరాళం అందించి పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు సహకరించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వైఆర్‌పీ ఫౌండేషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామని రవిప్రసాద్ ప్రకటించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. చదువు శక్తివంతమైనదని, విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అన్నారు. శుక్రవారం పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వారికి అలాగే పాఠశాలకు అవసరమైన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ పాఠశాలలు, విద్యార్థుల చదువులు, వారి భవిష్యత్ గురించి ఆలోచిస్తూనే ఉంటానన్నారు. పేద విద్యార్థులు 1వ తరగతి నుండి ఎంబీబీఎస్ వరకు చదువుకునేందుకు తమ ఫౌండేషన్ ద్వారా ఫీజు సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లోనూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, పేద విద్యార్థుల చదువులకు తన వంతు సహాయం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా 48 వ డివిజన్ కార్పొరేటర్ యామా కవిత దయాకర్ మాట్లాడుతూ, డబ్బున్న వారు ఎంతో మంది ఉన్నప్పటికీ, తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా ఖర్చు చేసే గుణం కలిగి ఉండటం గొప్ప విషయమన్నారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యకు సహాయం చేస్తున్న రవిప్రసాద్ సేవా దృక్పథాన్ని అభినందించారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆమె పేర్కొన్నారు. 41వ డివిజన్ కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావడం అభినందనీయమని, రవిప్రసాద్ సేవా దృక్పథం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యామా కవిత దయాకర్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ, అడ్వకేట్ జిల్లేపల్లి రాఘవ, గుత్తా రవీందర్, గార్లపాటి పురుషోత్తం, వైఆర్‌పీ ఫౌండేషన్ టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి అందించిన సహకారానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఏలిశాల రవిప్రసాద్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్సాహంగా జిల్లాస్థాయి ఎసీఎఫ్ఎస్ఐ కబడ్డీ పోటీలు

హన్మకొండ, సెప్టెంబర్ 25:(నేటినిజం ప్రతినిధి) స్కూల్ గేమ్స్?ఫెడరేషనష్ అఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఎస్ఐ) పాఠశాలస్థాయి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అండర్-17 బాలబాలికల కబడ్డీ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం హనుమకొండ జేఎన్ఎస్లోని ఇండోర్ కబడ్డీహాల్లో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ అండర్-14, 17 హనుమకొండ జిల్లా కార్యదర్శి వరికోటి వాసుదేవరావు తెలిపారు. హనుమకొండ జిల్లావ్యాప్తంగా ఉన్న 14మండలాల నుంచి 350 మంది బాలబాలికల, 100 మంది కోచ్‌లు, టెక్నికల్ అఫీషియల్స్?, పాల్గొన్నారని తెలిపారు.

ఇక్కడ జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన బాలబాలికల త్వరలో హనుమకొండ వేదికగా నిర్వహించే ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని వాసుదేవరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీపేట రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బోగి సుధాకర్, జిల్లా అధ్యక్షుడు శీలం పార్థసారధి, ఎస్ఏపీఈటీఏ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎ.ప్రభాకర్‌రెడ్డి, ఎసీఎఫ్ఎస్ఐ హనుమకొండ మండల కార్యదర్శి శ్రీధర్‌రావు, ఎస్ఏ పీఈటీలు వెంకటేశ్వర్లు, సురేష్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని నిధి కంపెనీల అధిక రాబడి హామీల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను హెచ్చరించిన ఎంసీఏ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:నిధి కంపెనీలు, వాటి కార్యకలాపాలపై కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసీఏ) ప్రజలను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా అధిక రాబడులు ఇస్తామంటూ హామీ ఇచ్చే సంస్థల్లో సరైన నేపథ్య పరిశీలన లేకుండా పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవద్దని ప్రజలను హెచ్చరించింది.

ఎన్‌డీహెచ్ - 4 దరఖాస్తులను పరిశీలించే సమయంలో, అనేక నిధి కంపెనీలు సంబంధిత చట్టం, దాని కింద రూపొందించిన నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించడం లేదని ఎంసీఏ గుర్తించింది. అలాగే, నిధి నిబంధనల ప్రకారం నిర్దేశించిన గడువులోగా నిధి కంపెనీలుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న అనేక సంస్థలు ఎన్‌డీహెచ్ - 4 దరఖాస్తును దాఖలు చేయలేదని కూడా గుర్తించింది.'నిధి'గా పనిచేయాలనుకునే ప్రతి కంపెనీ, తనను 'నిధి'గా ప్రకటించేందుకు లేదా ఆ హోదాను నవీకరించేందుకు ఎన్‌డీహెచ్-4 ఫారంలో దరఖాస్తు దాఖలు చేయాలి.అసాధారణంగా అధిక రాబడులు ఇస్తామంటూ ఏజెంట్లు చేసే హామీలు లేదా అనధికారిక భరోసాలపై మాత్రమే ఆధారపడి ఆర్థిక నిర్ణయాలు తీసుకోవద్దని ప్రజలకు సూచించారు. సంబంధిత కంపెనీని కేంద్ర ప్రభుత్వం 'నిధి'గా ప్రకటించిందో లేదో స్వయంగా నిర్ధారించుకోవడంతో పాటు, పెట్టుబడి నిబంధనలు, కాలవ్యవధిని జాగ్రత్తగా పరిశీలించాలి.అసాధారణ స్థాయిలో అధిక రాబడులు ఇస్తామని ఆశచూపి అనేక కంపెనీలు తమ సభ్యులను ప్రలోభపెడుతున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ఏజెంట్లు ఇచ్చే అసాధారణ రాబడుల హామీలపైగానీ, అనధికారిక వాగ్దానాలపైగానీ ఆధారపడి ఆర్థిక నిర్ణయాలు తీసుకోవద్దని కేంద్ర ప్రభుత్వం ప్రజలను హెచ్చరిస్తోంది. తాము పెట్టుబడి పెట్టే కంపెనీని కేంద్ర ప్రభుత్వం 'నిధి' కంపెనీగా గుర్తించిందో లేదో స్వయంగా సరిచూసుకోవాలని, దానికి సంబంధించిన నియమ నిబంధనలను, కాలపరిమితిని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించింది.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది

ములుగు, సెప్టెంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ములుగు మండల పార్టీ తాజా మాజీ అధ్యక్షులు సనికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి :ఖీా పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

సమావేశంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల సమస్యలు, ప్రజా సమస్యలు, గ్రామస్థాయి పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

### సమావేశంలో బడే నాగజ్యోతి పేర్కొన్న అంశాలు:

కార్యకర్తలకు :ఖీా పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందిపార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా పార్టీ నాయకత్వం అండగా నిలుస్తుందని బడే నాగజ్యోతి తెలిపారు కార్యకర్తలు ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదు

రాజకీయ పరిస్థితులు ఎలా ఉన్నా కార్యకర్తలు అధైర్యపడకుండా ప్రజల్లో ఉండాలని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో తగిన గుర్తింపు లభించేలా నాయకత్వం కృషి చేస్తుందని అన్నారు ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా పనిచేయాలి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున ప్రశ్నిస్తూ నిరంతరం పోరాడాలని కార్యకర్తలకు సూచించారు.గత :ఖీా పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి గత గ ప్రభుత్వ హయాంలో ములుగు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, ఆయా పనుల ద్వారా ప్రజలకు కలిగిన ప్రయోజ నాలను గ్రామస్థాయిలో చర్చించాలని సూచించారు.ప్రస్తుత ప్రభుత్వ హామీలపై ప్రజలకు వాస్తవ సమాచారం అందిం చాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రస్తుతం వాటి అమలు పరిస్థితి, ములుగు నియోజకవర్గానికి సంబంధించిన పెండింగ్ సమస్యలు వంటి అంశాలపై వాస్తవ సమాచారాన్ని సేకరించి ప్రజలకు వివరించాలని అన్నారు

మంత్రి సీతక్క గెలిచి 3 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ములుగు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలకి చెప్పాలి పంచాయతీ రాజ్ మంత్రిగా ఉండి వీరు ములుగు నియోజకవర్గ పరిధిలో జరిగిన ప్రధాన అభివృద్ధి ఏంటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ప్రజలకి కరెంట్ కూడా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు 22 ం పేరుతో ప్రజల భూములు లాక్కోవాలని ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్ర పై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలతో నిరంతరం మమేకమై, వారి సమస్యలను తెలుసుకుని, వారికి అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు సూచించారు.

పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు.

కార్యకర్తల ఐక్యతే పార్టీ బలం గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతి కార్యకర్త పరస్పర సమన్వయంతో పనిచేయాలని, వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా పార్టీ ప్రయోజనాల కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

రాబోయే పార్టీ కమిటీల్లో యువకులకు పెద్దపేట వేస్తాం అని ఈ సందర్భంగా తెలిపారు అలాగే యువకులు కూడా ఎంతో ఉత్సాహంతో పనిచేయాలి అని దిశ నిర్దేశం చేశారు ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగరడమే లక్షం గా కార్యకర్తలంతా సమష్టిగా, ఐక్యంగా పనిచేస్తూ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని బడే నాగజ్యోతి అన్నారు ములుగు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

### ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా పనిచేయాలి: బడే నాగజ్యోతి ములుగు మండల ముఖ్యకార్యకర్తల సమావేశం

ఈ సందర్భంగా బడే నాగజ్యోతి గారు మాట్లాడుతూ, "కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దు.. మీకు పార్టీ అండగా ఉంటుంది. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజల మధ్యనే ఉండాలి. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు నాయకత్వం అండగా నిలుస్తుంది" అని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు సనికొమ్ము రమేష్ రెడ్డి ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్ల కోగిల లక్ష్మి బైకని సాగర్ మాజీ ఎంపీపీ మురళి సర్పంచులు వీరబోయిన రాజేందర్ తప్పెట్ల రాజేందర్ దాసరి సరిత రమేష్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కోరం సంతోష్ కుడుముల లక్ష్మీనారాయణ పార్టీ నాయకులు వేములపల్లి బిక్షపతి ఎంపీటీసీ పోరం మాజీ అధ్యక్షులు పోరికా విజయరాంనాయక్ కాకి పురుషోత్తం అకుతోట చంద్రమౌళి ఉయ్యాల భద్రయ్య వంకుడోతూ రాందాస్ ముంజల బిక్షపతి గరిగ రఘు ఈశ్వరి రసమల్ల సురేందర్ పైడిమల్ల భాస్కర్ గండి కుమార్ రాణప్రతాప్ ఓఆ యూనిస్ అనుముల సురేష్ అన్న తిరుపతి ములుగు మండల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# శుభ్రమైన గాలి, ఆరోగ్యకరమైన జీవితం: పర్యావరణం ఆరోగ్యానికి ప్రాణం

## సెప్టెంబర్ 26... ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపు కుంటారు. 1991లో అంతర్జాతీయ పర్యావరణ ఆరోగ్య సమాఖ్య ప్రారంభించిన ఈ దినోత్సవం మానవ ఆరోగ్యం ప్రకృతితో ఎంత బలమైన అనుబంధం కలిగి ఉందో గుర్తు చేసే మహత్తర సందర్భం. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం, నిపుణుల కృషిని గుర్తించడం మాత్రమే కాక, రాబోయే తరాల భవిష్యత్తు సుస్థిరతకై పిలుపు నివ్వడమే ఈ దినోత్సవం ఉద్దేశ్యం.

మనిషి పుట్టుకతోనే ప్రకృతితో విడదీయరాని బంధం కలిగి ఉన్నాడు. వేదాలలోనే "మాతా భూమిః పుత్రోహం పృథివ్యాః" అని భూమిని తల్లి అని ఆరాధించారు. నదీ తీరాలపై సంస్కృతి వికాసం, వర్షాధార పంటల సాగు, అరణ్యాలలో తపస్సులు? ఇవన్నీ ప్రకృతి?మనిషి అనుబంధాన్ని ప్రతిబింబిస్తాయి. పురాణాల్లో గంగ, యమున, సరస్వతీ నదులను పుణ్య నదులుగా స్మరించారు. "వృక్షో రక్షతి రక్షితః" అని చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని వృక్షారాధనలో చెప్పారు. నాగపూజ, వన దేవతారాధన, గిరిదేవత పూజ?ఇవన్నీ ప్రకృతిని పవిత్రంగా భావించిన భారతీయ సంప్రదాయాలకు నిదర్శనం.

> **మనిషి పుట్టుకతోనే ప్రకృతితో విడదీయరాని బంధం కలిగి ఉన్నాడు. వేదాలలోనే "మాతా భూమిః పుత్రోహం పృథివ్యాః" అని భూమిని తల్లి అని ఆరాధించారు. నదీ తీరాలపై సంస్కృతి వికాసం, వర్షాధార పంటల సాగు, అరణ్యాలలో తపస్సులు? ఇవన్నీ ప్రకృతి?మనిషి అనుబంధాన్ని ప్రతిబింబిస్తాయి. పురాణాల్లో గంగ, యమున, సరస్వతీ నదులను పుణ్య నదులుగా స్మరించారు. "వృక్షో రక్షతి రక్షితః" అని చెట్లను రక్షిస్తే అవి**

కానీ ఆధునిక యుగంలో పరిశ్రమల పొగ, వాహనాల కాలుష్యం, రసాయనాల అధిక వినియోగం, ప్లాస్టిక్ వ్యర్థాలు?ఇవి మనిషి?ప్రకృతి బంధాన్ని క్షీణింపజేశాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం గాలి కాలుష్యం వల్ల దాదాపు 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. భారత దేశంలోనే 2019లో సుమారు 17 లక్షల మంది గాలి కాలుష్యం కారణంగా మృతిచెందారు. 2023లో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల ప్రకారం దేశంలోని 131 నగరాల్లో 90 నగరాలు గాలి నాణ్యత ప్రమాణాలను మించాయి. నీటి కాలుష్యం పరిస్థితి కూడా తీవ్రంగానే ఉంది. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక ప్రకారం ప్రతి రోజూ గంగానదిలో మూడువేల మిలియన్ లీటర్ల మలిన జలాలు చేరుతున్నాయి.

ఈ సమస్యలు కేవలం గణాంకాలకే పరిమితం కావు. వేసవిలో ఉష్ణోగ్రతలు భరించలేనంత పెరగడం, వర్షపాతం అనమానంగా కురవడం, వరదలు?కరువులు అధికమవడం? ఇవి మనం ఎదుర్కొంటున్న వాస్తవాలు. భారత వాతావరణ విభాగం గణాంకాల ప్రకారం 1901 నుండి 2020 వరకు దేశ సగటు ఉష్ణోగ్రత 0.7 డిగ్రీల సెల్సియస్ పెరిగింది. చిన్న సంఖ్యలా కనిపించినా, దీని ప్రభావం ఆహారోత్పత్తి, నీటి లభ్యత, ప్రజారోగ్యంపై తీవ్రంగా పడుతోంది.

పర్యావరణ పరిరక్షణ కోసం భారతదేశంలో ఎన్నో ఉద్యమాలు పుట్టుకొచ్చాయి. 1973లో ఉత్తరాఖండ్‌లో ప్రారంభమైన చిప్కో ఉద్యమం చెట్ల నరికివేతను అడ్డుకుని అడవులను రక్షించడంలో మహిళల శక్తిని ప్రపంచానికి చూపించింది. 1985లో ప్రారంభమైన నర్మదా బచావో ఆందోళన నదులపై నిర్మితమవుతున్న పెద్ద అణకట్టల వల్ల నిరాశ్రయులవుతున్న ప్రజల సమస్యలను ప్రపంచ దృష్టికి తీసుకు వెళ్ళింది. ఈ ఉద్యమాలు పర్యావరణ పరిరక్షణ ఎంత ముఖ్యమో చాటి చెప్పాయి.

ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ప్రతిసారి ఒక అంశాన్ని ముందుకు తెస్తుంది. గతంలో "వాతావరణ మార్పుల సవాళ్లు," "ఆహార భద్రత," "వ్యాధుల నివారణలో పర్యావరణ పాత్ర" వంటి అంశాలు చర్చకు వచ్చాయి. 2024లో "ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే శక్తివంతమైన సమాజాల నిర్మాణం" అనే అంశంపై దృష్టి సారించారు. 2025లో అయితే "శుభ్రమైన గాలి ? ఆరోగ్యవంతమైన జీవితం" అనే నినాదాన్ని ఎంచుకున్నారు. గణాంకాల ప్రకారం శుభ్రమైన గాలి అందరికీ లభిస్తే సగటు మానవ జీవితకాలం 2.2 సంవత్సరాలు పెరుగుతుంది.

ఈ సవాళ్లను ఎదుర్కోవడం కోసం వ్యక్తిగత, సామాజిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో కృషి అవసరం. వ్యక్తిగతంగా చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అలవాట్లు పెద్ద మార్పుకు దోహదం చేస్తాయి. సామాజికంగా పరిశ్రమలపై కఠిన నియంత్రణలు, వ్యర్థాల పునర్వినియోగం, పునరుత్పాదక శక్తి వినియోగం అవసరం. జాతీయ స్థాయిలో చట్టాల కఠిన అమలు కావాలి. అంతర్జాతీయ స్థాయిలో వాతావరణ మార్పులు, అంటువ్యాధుల వ్యాప్తి వంటి సమస్యలపై దేశాలు కలసికట్టుగా పని చేయాలి. 2015లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన స్థిరాభివృద్ధి లక్ష్యాలు కూడా ఇదే దిశగా మార్గదర్శనం చేస్తున్నాయి.

ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ఇచ్చే సందేశం స్పష్టమే?ప్రకృతి రక్షణే ప్రజారోగ్యం. పర్యావరణం క్షీణిస్తే మన ఆరోగ్యం క్షీణిస్తుంది. ప్రకృతిని రక్షించడం అంటే మన భవిష్యత్తును రక్షించడం. ప్రతి వ్యక్తి, ప్రతి సమాజం, ప్రతి దేశం ఈ బాధ్యతను గుర్తించి కృషి చేస్తేనే ఆరోగ్యకరమైన, సుస్థిరమైన ప్రపంచాన్ని మనం సృష్టించ గలుగుతాం.



-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

---

# పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సేవలు, సిద్ధాంతాలు స్ఫూర్తిదాయకం

### -నగర మేయర్ కోలగాని శ్రీనివాస్



కరీంనగర్, సెప్టెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి) సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, సమాజంలోని ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత మేధావి, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారి సేవలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారి జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ నగరంలోని పార్లమెంట్ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారు ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాలు సమాజంలోని ప్రతి వర్గం సమగ్ర అభివృద్ధికి దోహదపడే గొప్ప ఆలోచనా విధానాలని పేర్కొన్నారు. దేశంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలన్నదే ఆయన ఆశయమని తెలిపారు. దేశ సేవ, సమాజ సేవ పట్ల పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చూపిన అంకితభావం, నిస్వార్థ సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మేయర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారికి ఘన నివాళులు అర్పించారు.

# న్యాయవాదుల కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి....




కరీంనగర్, సెప్టెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అడ్వకేట్ మ్యూచువల్ ఎడెడ్ కోపరేటివ్ త్రిఫ్ట్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నూతన అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జ్ ఎస్ శివ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ తెలిపారు. న్యాయవాదుల కుటుంబాల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సొసైటీ ని న్యాయవాదులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. సమాఖ్య అభివృద్ధి కోసం న్యాయ వాదులు సహకారం అందించాలని కోరారు. సొసైటీ ద్వారా లభించే సేవలన్నీ దిన,దినాభి వృద్ధి చెందాలని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు న్యాయవాదులు ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సిహెచ్. కిరణ్ కుమార్, సెక్రెటరీ బెజ్జంకి శ్రీకాంత్, జాయింట్ సెక్రెటరీ బొడ్ల గీతారాణి, ట్రెజరర్ సుంకే దేవకిషన్ మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ డా. ఎం మదన్ బాబు, బి. శివకు మార్, ఎం. అనురాధ, సిహెచ్. భూమా చారి, బి. శ్రీ నివాస్, బి. స్వామి, బి. శాంతి కుమార్, యూ. కరుణ శ్రీ, తదితర న్యాయవాదులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత, దేశభక్తికి నిలువెత్తు రూపం "పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ"

### -బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం....



కరీంనగర్, సెప్టెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి) ప్రతినిధిఅంత్యోదయ స్ఫూర్తి ప్రదాత, దేశభక్తికి నిలువెత్తు రూపం "పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ" అని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం కొనియాడారు. భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పార్లమెంట్ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ సమాజాభివృద్ధే ధ్యేయంగా దీన్ దయాల్ జీవితం కొనసాగిందన్నారు. భరతమాత ముద్దుబిడ్డ, దేశోద్ధారకుడయిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన 'ఏకాత్మ మానవతావాదం' భావజాలం దేశ రాజకీయాలకు, సమాజానికి ఎప్పటికీ మార్గదర్శకమన్నారు.' అంత్యోదయ' సిద్ధాంతమే మన మార్గం అని, సమాజంలో అట్టడుగున ఉన్న చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనే ధ్యేయంతో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 'అంత్యోదయ' సిద్ధాంతం కోసం తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేశారని తెలిపారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ నిస్వార్థ రాజకీయాలు, అంకితభావం, దేశభక్తి నేటి తరానికి నిలువెత్తు నిదర్శనమన్నారు.. ప్రతి బీజేపీ కార్యకర్త ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ,గుజ్జ శ్రీనివాస్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆడి చెర్ల రాజు , గుంజేటి శివ కుమార్ , కటకం లోకేష్ , ఊగిలే సుధాకార్, ముత్యాల జగన్ రెడ్డి, జోన్ , మండల ఆద్యక్షులు మాడిశెట్టి సంతోష్, పాదనీ శివరాజ్, జాడి బాల్ రెడ్డి, అవుధూర్తి శ్రీనివాస్, కుంట తిరుపతి, కార్పొరేటర్ లు బండ రమణారెడ్డి, కర్రే అనిల్ , నాంపల్లి శ్రీనివాస్ , దాసరి రమణారెడ్డి బీజేవైఎం నాయకులు గుర్రం వెంకటేష్ కోలా అశోక్ లు పాల్గొని దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# 'పీఎం మెమెంటోస్ ఈ వేలం-2026'లో వేలానికి కేరళ సాంస్కృతిక జ్ఞాపికలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25కేరళకు చెందిన కళలు, హస్తకళలు, ప్రదర్శన సంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే 32 విభిన్న స్మారక చిహ్నాలు పీఎం మెమెంటోస్ ఈ వేలం 2026లో వేలానికి అందుబాటులో ఉంచారు. ఈ సేకరణలో సంప్రదాయ నెట్టూర్ పెట్టి, చుండన్ వల్లం సూక్ష్మ నమూనా, కథకళి, తెయ్యం కళాఖండాలు, కేరళ కుడ్యచిత్ర కళ, చారిత్రక బేపూర్ ఉరుకు చెందిన హస్తకళతో రూపొందించిన నమూనా వంటి ప్రత్యేకమైన వస్తువులు ఉన్నాయి.

ఆరెంజ్ నెట్టూర్ పెట్టి- కేరళ సంప్రదాయ ఆభరణాల పెట్టె. కుడ్య చిత్రకళ, ఇత్తడి అలంకరణలతో కూడిన అభరణాల పెట్టె. నెట్టూర్ పెట్టిని పూర్వకాలంలో సంపన్న కుటుంబాల్లో ఆభరణాలు, పవిత్ర వస్తువులను భద్రపరచడానికి ఉపయోగించేవారు. ఈ రూపంలోని పెట్టెలు కేరళకు చెందిన సంప్రదాయ హస్తకళా నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తాయి. కేరళ నౌకా వాణిజ్య సంప్రదాయాలకు ప్రతీకగా చుండన్ వల్లం కూడా ఈ సేకరణలో ఉంది. ఇది కేరళ బ్యాక్‌వాటర్స్‌తో పాటు ఓనం పండుగ సందర్భంగా నిర్వహించే పడవ పోటీలతో అనుబంధం కలిగిన సంప్రదాయ సర్పాకార పడవ. మరో ప్రత్యేకమైన జ్ఞాపిక సూక్ష్మ బేపూర్ ఉరు నమూనా. ఇది సంప్రదాయ చెక్కతో రూపొందించే సముద్ర నౌక. నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కాలికట్ జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ (ఎన్ఎస్‌టీఐ) ఈ నమూనాను హస్తకళా పద్ధతిలో తయారు చేశారు. బేపూర్ ప్రాంతానికి చెందిన నిపుణులైన వడ్రంగులు సంప్రదాయంగా నిర్మించే చెక్క నౌకలను ఈ నమూనా ప్రతిబింబిస్తుంది. ఈ సేకరణలో కేరళ ప్రదర్శన కళలకు సంబంధించిన పలు కళాఖండాలు ఉన్నాయి. కథకళి నర్తకి ప్రదర్శన బొమ్మ, కథకళి కళాకారుడి చిత్రపటం. ఈ శాస్త్రీయ నృత్య నాటక కళారూపంలోని ప్రత్యేక అంశాలైన విస్తృత అలంకరణతో కూడిన మేకప్, వస్త్రధారణ, ఆభరణాలు, విశిష్టమైన కిరీటం వంటి అంశాలను స్పష్టంగా ప్రదర్శిస్తాయి. మరో విశిష్టమైన కళాఖండం భైరవన్ తెయ్యం పూజా కళా శిల్పం. ఉత్తర కేరళలోని ఆచారబద్ధమైన నృత్య-కళా సంప్రదాయానికి చెందిన భైరవన్ తెయ్యాన్ని ఈ శిల్పం ప్రతిబింబిస్తుంది. ఈ రూపం పరమశివుడి ప్రతిరూపంగా ప్రసిద్ధి చెందినదిగా సేకరణలో పేర్కొన్నారు. ఇందులో భైరవన్ తెయ్యానికి ప్రత్యేకమైన కిరీటం, ముఖ అలంకరణ, కవచాలు, సంప్రదాయ వస్త్రధారణ వంటి అంశాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తాయిఇక కేరళ కూద్య చిత్రకళా సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ గురువాయూర్ దేవస్థానంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మురల్ పెయింటింగ్ కళాకారులు గీసిన రాధ, కృష్ణుడు, గోపికలను ఫ్రేమ్ చేసిన పెయింటింగ్ ఈ సేకరణలో ఉంది. మర్రిచెట్టు కింద శ్రీకృష్ణుడు వేణువు వాయిస్తుండగా, ఆయన పక్కన రాధ, ఒక గోపిక ఉన్న దృశ్యాన్ని ఈ చిత్రంలో చూపించారు. ప్రత్యేకంగా సిద్ధం చేసిన సిమెంట్ షీట్‌పై సంప్రదాయ అయిదు రంగుల పంచవర్ణ పద్ధతిని ఉపయోగించి ఈ కళాఖండాన్ని రూపొందించారు. లఈ సేకరణలో కేరళ ఆధ్యాత్మిక, సామాజిక వారసత్వానికి సంబంధించిన కళాఖండాలు కూడా ఉన్నాయి. వీటిలో ఆది శంకరాచార్యుల భక్తిపూర్వక చిత్రపటం, శివగిరి మఠం స్మారక చెక్క దేవాలయాన్ని ప్రతిబింబించే చెక్కిన చెక్క పలక, పోయకైల్‌కయిల్ శ్రీ కుమార గురుదేవన్ ఫోటో. శ్రీ విద్యాధిరాజ చట్టంబి స్వామికల్ ఫోటో వంటివి ఉన్నాయి. వైకోమ్ సత్యాగ్రహం 100 సంవత్సరాల స్మారక కళాఖండం కూడా ఈ సేకరణలో భాగంగా ఉంది. ఇతర కళాఖండాల్లో సంప్రదాయ నెట్టిపట్టం, కేరళకు చెందిన ఇత్తడి వాస్తు దీపం, శ్రీ గురువాయూరప్పన్ స్వామి చెక్కిన చెక్క విగ్రహం, సంప్రదాయ శంఖం స్మారక చిహ్నం, తదితరాలు ఉన్నాయి.

# బెంగళూరులోని ఐఐఎస్‌సీలో 'సేవ ఫస్ట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్'ను ప్రారంభించనున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (భారతీయ విజ్ఞాన సంస్థ-ఐఐఎస్‌సీ)లో 'సేవ ఫస్ట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్' (ఎస్ఎఫ్ఐసీ)ను కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి రేపు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువతను సమాజంలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలను రూపొందించేలా ప్రోత్సహిస్తారు. ఈ పరిష్కారాలను పరీక్షించి, మెరుగుపరిచి, అమలు చేసే దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం అవకాశం కల్పిస్తుంది. కర్ణాటక, తమిళనాడు, కేరళం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్, నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరి సహా అయిదు రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ పోటీని నిర్వహించనున్నారు.

ఈ పోటీలో పాఠశాలలు, పారిశ్రామిక శిక్షణా సంస్థలు (ఐటీఐలు), పాలిటెక్నిక్‌లు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన యువత పాల్గొంటారు. ఇందులో జూనియర్, టెక్నికల్, ఓపెన్ అనే మూడు స్థాయిలు ఉంటాయి. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న పాఠశాల విద్యార్థులు జూనియర్ స్థాయిలో పాల్గొనవచ్చు. ఈ స్థాయిలో విద్యార్థులు స్థానిక సమస్యలను గుర్తించి, వాటికి సరళమైన ఆచరణాత్మక పరిష్కారాలను లేదా తగిన ఆలోచనలతో కూడిన సేవలు, పాలనకు సంబంధించిన పరిష్కారాలను రూపొందించవచ్చు. ఐటీఐలు, పాలిటెక్నిక్‌ల విద్యార్థులు ఇంజినీరింగ్, పరికరాల తయారీ (ఫ్యాబ్రికేషన్), ఎలక్ట్రానిక్స్, ప్రాసెస్ సొల్యూషన్స్‌కు సంబంధించిన పరిష్కారాలపై దృష్టి సారిస్తారు. డిగ్రీ, పీజీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు తమ పరిష్కార నమూనాలు లేదా ప్రయోగాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించాలి. వాటిని వాస్తవంగా అమలు చేసే అవకాశం, విధానం కూడా స్పష్టంగా చూపించాల్సి ఉంటుంది.

ఈ ఛాలెంజ్ అయిదు జాతీయ ప్రాధాన్యత అంశాలపై దృష్టి సారిస్తుంది. అవి: 1) పరిశుభ్రమైన, సుస్థిరమైన భారత్, 2) సంపన్న రైతులు-సంపన్న భారత్, 3) ఆరోగ్యకరమైన, సమ్మిళిత భారత్, 4) విద్యావంతమైన, నైపుణ్యం కలిగిన భారత్, 5) సురక్షితమైన భారత్. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రేషన్లు సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 24, 2026 వరకు అందుబాటులో ఉంటాయి. ఈ ఛాలెంజ్ చివరి దశ అయిన జాతీయ ఫైనల్‌ను 2026 డిసెంబర్ 10 నుంచి 17 వరకు న్యూఢిల్లీలో నిర్వహించనున్నారు.

పోటీలో పాల్గొనేవారికి విద్యా రంగం, పరిశ్రమల నిపుణుల మార్గదర్శకత్వం, ప్రయోగశాలల సదుపాయం, పరికరాల తయారీ సౌకర్యాలు, పరీక్షల నిర్వహణకు సహకారం, ఇంక్యుబేషన్, ప్రారంభ దశ నిధులు, పైలట్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం, క్షేత్రస్థాయి పరీక్షలకు అవకాశాలు, మేధో సంపత్తి హక్కుల పరిరక్షణకు సంబంధించిన మార్గదర్శకత్వం అందుబాటులో ఉంటాయి. ఆశాజనకమైన పరిష్కారాలను అవసరమైతే కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలతో అనుసంధానం చేసి వాటిని అమలు చేసే అవకాశాలను కల్పిస్తారు.

ఈ ఛాలెంజ్‌ను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఐఐఎస్‌సీ బెంగళూరు ఈ కార్యక్రమానికి నోడల్ సంస్థగా వ్యవహరిస్తోంది.

సమాజంలో పాతుకుపోయిన సమస్యలను గుర్తించడం నుంచి వాటికి పరిష్కారాలను రూపొందించే దిశగా యువతను ప్రోత్సహించడం.. సమాజ అవసరాల ఆధారంగా కొత్త ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. వికసిత్ భారత్ ఏ 2047 లక్ష్య సాధనకు యువత తమ వంతు సహకారం అందించేలా చేయడం కూడా ఈ కార్యక్రమం ఉద్దేశం.

# ప్రతి పౌరుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి : సీఈవో సుదర్శన్ రెడ్డి

హైదరాబలాద్, సెప్టెంబర్ 25: ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాల ను శుక్రవారం పరిశీలించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారుల పనితీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

తాండూర్ పట్టణంలోని పాత మున్సిపాలిటీ, ఎంపీటీ హాల్, గౌతాపూర్ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆన సందర్శించి బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఓటరు నమోదు, నోటీసుల పంపిణీ, ధ్రువీకరణ పత్రాల స్వీకరణ తదితర ప్రక్రియలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 60 శాతం ఓటర్లకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో మాత్రం 72 శాతం నోటీసుల పంపిణీ పూర్తయినట్లు వెల్లడించారు.

నోటీసులు అందుకున్న ఓటర్లు అందులో పేర్కొన్న వివరాల ప్రకారం అవసరమైన సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్క పౌరుడు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకోవడానికి వ్యక్తిగతంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా ఉందని వివరించారు. అలాగే ఆయా ప్రాంతాల్లోని బీఎల్‌వోల సహకారంతో కూడా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.

తాండూర్ ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ , ఆర్డీవో అనిత, తహసీల్దార్ తారా సింగ్, డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar,Hyderabad-500020. Telangana.
'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93.